RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 10 సంచిక : 213 శనివారం 01 - 02 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయున వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-



2లో

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో

## చిక్కుకుపోయిన 8 మంది మృతి..!

- ఎవరూ ప్రాణాలతో బయటపడలేదని సమాచారం
- సొరంగంలో చిక్కుకున్న 8 మంది కార్మికులందరూ
- మరణించినట్టుగా సంబంధిత వర్గాలు తెలిపాయి
- ఎవరినీ సజీవంగా కనుగొనలేకపోయినట్టుగా సమాచారం
- ఉదయానికి ఒకటి నుంచి రెండు మృతదేహాలను బయటకు తీసే అవకాశం
- శనివారం ఉదయం 8.30 గంటలకు కూలిన పైకప్పు

### రాష్ట్రానికి నిధులు మంజూరు చేయించడం

# కిషన్ రెడ్డి నైతిక బాధ్యత

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సీఎం రేవంత్ లేఖ
- హైదరాబాద్ మెట్రోపై లేఖలో పేర్కొన్న సీఎం
- రాష్ట్ర ప్రాజెక్టుల అంశంలో కిషన్ రెడ్డి పూర్తిగా నిర్లక్ష్యం వహించారన్న సీఎం
- ఐదు కారిడార్లకు ఆమోదం తెలపాలి
- కీలకమైన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు సహకరించాలని ప్రధాని నరేంద్ర మోదీ కిషన్ రెడ్డిని కోరినట్లు ముఖ్యమంత్రి ప్రస్తావన
- హైదరాబాద్ సివరేజ్ మాస్టర్ ప్లాన్,వరంగల్ భూగర్భ డ్రైనేజీకి
- అనుమతులో కోసం కిషన్ రెడ్డితో చర్చించి లేఖ
- కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడే బెంగళూరు,
- చెన్నై మెట్రో రైలుకు కేంద్రం అనుమతిచ్చింది



కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలకు బదులిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రాలకు ప్రాజెక్టుల మంజూరు చేయడానికి కేంద్రానికి ఒక విధానముంటుందని, సీఎం అవగాహనరాహిత్యంతో మాట్లాడుతున్నారన్న కిషన్ రెడ్డి వ్యాఖ్యలు బాధ్యత రహితమని రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా, సమాఖ్య విధానానికి కట్టుబడి, పూర్తి పారదర్శకంగా పాలన సాగిస్తున్నామని లేఖలో సీఎం పేర్కొన్నారు. మెట్రో రెండో దశ, ఆర్ఆర్ఆర్, రీజనల్ రింగ్ రైలు, మూసీ పునరుజ్జీవనం, డ్రైపోర్టు వంటి కీలక ప్రాజెక్టులకు కేంద్ర విధివిధానాలను పూర్తిగా పాటిస్తున్నామని తెలిపారు. ప్రాజెక్టుల కోసం ప్రధాని, ఇతర కేంద్ర మంత్రులతో పాటు కిషన్ రెడ్డిని కూడా కలిసినట్లు లేఖలో ప్రస్తావించారు.

**ఐదు కారిడార్లకు ఆమోదం తెలపాలి :** ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మెట్రో మొదటి దశ ప్రాజెక్టు చేపట్టిందని, రెండో దశ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ సర్కారు నిర్లక్ష్యం చేసిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నలుమూలలా అభివృద్ధి చేసే లక్ష్యంతో తమ ప్రభుత్వం 24 వేల 269 కోట్ల రూపాయలతో ప్రతిపాదించిన ఐదు కారిడార్లకు ఆమోదం తెలపాలని ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు హర్‌దీప్ సింగ్ పురీ, మనోహర్ లాల్ ఖట్టర్‌తో కిషన్ రెడ్డిని కూడా కలిసి కోరినట్లు తెలిపారు. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడే బెంగళూరు, చెన్నై మెట్రో రైలుకు కేంద్రం అనుమతిచ్చిందని సీఎం గుర్తు చేశారు. కీలకమైన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు సహకరించాలని ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు సీఆర్ పాటిల్, మనోహర్ లాల్ ఖట్టర్‌తో - వివరాలు 2 లో

### వేసవిలో తిరుమలకు వచ్చే

## భక్తులకు టీటీడీ గుడ్‌న్యూస్



2లో

- అన్నమయ్య భవనంలో వేసవి సెలవుల యాత్రికుల రద్దీకి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్ష
- మొదటి ఘాట్ రోడ్డులోని అక్కగార్ల గుడి, శ్రీవారి సేవా సదన్,తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో చలువ పెయింట్
- నిరంతరాయంగా యాత్రికులకు అసౌకర్యం కలగకుండా విద్యుత్ సరఫరా
- తగినంత లడ్డూల బఫర్ స్టాక్

### భారత్-ఈయూ

## వాణిజ్య ఒప్పందానికి ఇదే సరైన సమయం

- ప్రధాని మోదీతో ఈయూ చీఫ్ ఉర్సులాకీలక భేటీ
- భారత్‌తో రక్షణ భాగస్వామ్యానికి యూరప్ ఆసక్తి
- స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపైనా ప్రత్యేక ఫోకస్
- ఉక్రెయిన్ ఓడిపోతే ప్రపంచానికే ముప్పు : ఈయూ చీఫ్
- స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై పీయూష్ గోయల్‌తో చర్చలు



2లో

భారత్‌తో భద్రత, రక్షణ భాగస్వామ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని భావిస్తున్నామని యూరోపియన్ యూనియన్ (ఈయూ) చీఫ్ ఉర్సులా వాన్ డెర్ లెయెన్ అన్నారు. గతంలో తాము ఇలాంటి ఒప్పందాన్ని జపాన్, దక్షిణ కొరియాతో కుదుర్చుకున్నామని తెలిపారు. సైనిక - వివరాలు 2 లో

# ట్రంప్‌కు మరో బిగ్ షాక్..

బెడిసికొడుతున్న నిర్ణయాలు

ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు విషయంలో ట్రంప్ నిర్ణయాన్ని నిలిపివేస్తూ డిస్ట్రిక్ట్ జడ్జి ఆదేశాలు జారీ

తొలగింపు ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకోవాలి

అనవసర ఖర్చులను తగ్గించే ప్రణాళికలో భాగంగా ఫెడరల్ ఉద్యోగులను తొలగింపు



2లో



2లో

## మేం

## 'పింక్ బుక్' రాస్తున్నాం..

- ఎమ్మెల్సీ కవిత స్ట్రాంగ్ వార్నింగ్!
- ప్రత్యర్థి పార్టీల నేతలకు, అధికారులకు వార్నింగ్
- కార్యకర్తలపై దాడులు చేసిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టబోం
- కాంగ్రెస్ చేపట్టిన కుల గణన సర్వే తప్పుడు తడక
- 'సింగోటం ఆలయ అభివృద్ధికి కేటాయించిన రూ.15 కోట్లను క్యాన్సిల్ చేయడం దారుణం

# ఏపీ బడ్జెట్

# రూ.3.22 లక్షల కోట్లు

- ప్రభుత్వం ఏర్పడ్డాక కూటమి సర్కార్ తొలిసారి పూర్తి స్థాయి బడ్జెట్
- అసెంబ్లీలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను
- ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల
- ముహూర్తం ప్రకారం 10.08 గంటలకు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మంత్రి
- తొలిసారి 3 లక్షలు కోట్ల రాష్ట్ర బడ్జెట్
- వైసీపీ ప్రభుత్వ ఆర్థిక అరాచకత్వాన్ని హిరోషిమాపై అణుదాడితో పోలిక
- వైసీపీ పాలనలో కాంట్రాక్టర్లే రాష్ట్ర ప్రభుత్వాన్ని బ్లాక్ లిస్టులో పెట్టారు
- రెవెన్యూ వ్యయం అంచనా రూ.2,51,162 కోట్లు
- మూలధన వ్యయం అంచనా రూ.40,635 కోట్లు



2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. నిర్ణయించిన ముహూర్తం ప్రకారం 10.08 గంటలకు మంత్రి బడ్జెట్ ప్రసంగంమొదలు పెట్టారు. ప్రభుత్వం ఏర్పడ్డాక కూటమి సర్కార్ తొలిసారి పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి 322359 కోట్లతో - వివరాలు 2 లో





2లో

## ఏపీ బడ్జెట్ బుక్‌లో

## కలర్ ఎక్కువ.. కంటెంట్ తక్కువ

- మాజీ మంత్రి బుగ్గన సెటైర్లు
- అప్పుల లెక్కలపై మీరు కరెక్టా.. కాగ్ కరెక్టా
- కూటమి సర్కార్ బడ్జెట్ మసిపూసి మారేడుకాయ
- 9నెలల్లోనే రికార్డ్ స్థాయిలో లక్షా 30వేల కోట్లకుపైగా అప్పులు
- చంద్రబాబు ఎప్పుడు పీఠం ఎక్కినా రెవెన్యూ లోటు

# ఏపీ బడ్జెట్ రూ.3.22 లక్షల కోట్లతో

రెవెన్యూ వ్యయం అంచనా రూ.2,51,162 కోట్లు
మూలధన వ్యయం అంచనా రూ.40,635 కోట్లు
రెవెన్యూ లోటు రూ.33,185 కోట్లు
ద్రవ్యలోటు రూ.79,926 కోట్లు
వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు
పౌరసరఫరాల శాఖకు రూ.3,806 కోట్లు
ఎస్సీల సంక్షేమానికి రూ.20,281 కోట్లు
ఎస్టీల సంక్షేమానికి రూ.8,159 కోట్లు
బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు
అల్పసంఖ్యాక వర్గాల కోసం రూ.5,434 కోట్లు
మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం రూ.4,332 కోట్లు
నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖకు రూ.1,228 కోట్లు
పాఠశాల విద్యాశాఖకు రూ.31,805 కోట్లు
ఉన్నత విద్యాశాఖకు రూ.2,506 కోట్లు
వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమానికి రూ.19,264 కోట్లు
పంచాయతీరాజ్ శాఖకు రూ.18,847 కోట్లు
పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు రూ.13,862 కోట్లు
గృహనిర్మాణ శాఖకు రూ.6,318 కోట్లు
జలవనరుల శాఖకు రూ.18,019 కోట్లు
పరిశ్రమలు, వాణిజ్య శాఖకు రూ.3,156 కోట్లు
ఇంధన శాఖకు రూ.13,600 కోట్లు
ఆర్అండ్‌బీకి రూ.8,785 కోట్లు
యువజన పర్యాటక, సాంస్కృతిక శాఖకు రూ.469 కోట్లు
గృహ మంత్రిత్వశాఖకు రూ.8,570 కోట్లు
తెలుగు భాష అభివృద్ధి, ప్రచారం కోసం రూ.10 కోట్లు
మద్యం, మాదకద్రవ్యాల రహిత రాష్ట్రం కోసం నవోదయ 2.0 కార్యక్రమానికి రూ.10 కోట్లు
అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు
పోలవరం కోసం రూ.6,705 కోట్లు



జల్‌జీవన్ మిషన్ కోసం రూ.2800 కోట్లు
తల్లికివందనం కోసం రూ.9,407 కోట్లు

ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టారు. రాష్ట్ర బడ్జెట్ తొలిసారి 3 లక్షలు కోట్లు దాటింది. సూపర్ సిక్స్, మేనిఫెస్టో హామీలకు, అభివృద్ధి పనులకు ఎక్కువ కేటాయింపులు జరపాల్సి రావడంతో 3 లక్షల కోట్లు దాటింది. రెవెన్యూ వ్యయం 251162 కోట్లు కాగా రెవెన్యూ లోటు 33185 కోట్లు ఉంది. ద్రవ్య లోటు 79926 కోట్లు ఉంది. మూల ధన వ్యయం 40635 కోట్లు గా ఉంది.బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కీలక కామెంట్లు చేసారు. గత ప్రభుత్వ తప్పిదాలను, నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఎండగట్టారు. వైసీపీ ప్రభుత్వ ఆర్థిక అరాచకత్వాన్ని హిరోషిమాపై అణుదాడితో పోల్చారు. తమ పిల్లల భవిష్యత్ కోసం 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారని వెల్లడించారు. చంద్రబాబు తొలిసారి సీఎం అయినప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో పరిస్థితులు ఎంత దారుణంగా ఉండేవో ఇప్పుడూ అంతకు మించిన స్థాయిలో దారుణమైన పరిస్థితులు ఉన్నాయన్నారు. అప్పులు చేయడమే తప్ప అప్పులు తీర్చడాన్ని మరిచిన గత ప్రభుత్వ తప్పుడు విధానాలను సరి చేస్తున్నామని వ్యాఖ్యానించారు. వైసీపీ పాలనలో కాంట్రాక్టర్లే రాష్ట్ర ప్రభుత్వాన్ని బ్లాక్ లిస్టులో పెట్టారని తెలిపారు. కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులు జరపకపోవడంతో అభివృద్ధి పనులు చేయడానికి కాంట్రాక్టర్లు గత ప్రభుత్వంలో ముందుకు రాలేదన్నారు.

# భారత్-ఈయూ వాణిజ్య ఒప్పందానికి ఇదే సరైన సమయం



సామర్థ్యాలను పెంచుకునే దిశగా భారత్ వేగంగా పురోగమిస్తోందని- ఈ విషయంలో భారత్-ఈయూ పరస్పరం చేదోడును అందించుకోగలవు అని నేను నమ్ముతున్నానన్నారు. ప్రధాని మోదీతో సమావేశానికి ముందు ఒక సదస్సులో ఈయూ చీఫ్ ఉర్సులా కీలక వ్యాఖ్యలు చేశారు.

**'భారత్‌కు ఆసక్తి ఉంది'**

"రక్షణ రంగ పారిశ్రామిక ప్రాజెక్టులలో ఈయూతో కలిసి పనిచేసేందుకు భారత్ ఆసక్తిగా ఉందని తెలిసి నాకు చాలా సంతోషం కలిగింది. సైనిక సామర్థ్యాలను పెంచుకునే దిశగా భారత్ వేగంగా పురోగమిస్తోంది. ఈ విషయంలో భారత్-ఈయూ పరస్పరం చేదోడును అందించుకోగలవు అని నేను నమ్ముతున్నాను. సీమాంతర ఉగ్రవాదం, సముద్ర జలాల్లో భద్రత, సైబర్ దాడులు, కీలకమైన మౌలిక సదుపాయాలపై ఉగ్ర దాడులు వంటి విషయాల్లో కలిసి పనిచేసేందుకు మేం సిద్ధం" అని ఉర్సులా ప్రకటించారు.

**'ఇదే సరైన సమయం'**

"గత 30 ఏళ్లలో భారత్-ఈయూ చాలా విషయాల్లో సంపూర్ణ విశ్వాసంతో పరస్పర సహకారాన్ని అందించుకున్నాయి. ఈ సహకారానికి పరిమితులు విధించుకునే సమయం కాదు ఇది. ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా స్పందించాల్సిన సమయం ఇది. మాటలు కాదు కీలకమైన చేతల సమయం ఇది" అని ఈయూ చీఫ్ వ్యాఖ్యానించడం గమనార్హం.

**ఉక్రెయిన్ ఓడిపోతే ప్రపంచానికే ముప్పు : ఈయూ చీఫ్**

"ఉక్రెయిన్ విషయంలో మేం(ఈయూ) పూర్తి స్పష్టతతో ఉన్నాం. ఉక్రెయిన్ ఒకవేళ ఓడిపోతే, ప్రపంచంలో ఎక్కడైనా అదే తరహా పరిస్థితి పునరావృతమయ్యే ముప్పు ఉంటుంది. అంతర్జాతీయ సరిహద్దును ఉల్లంఘించి పొరుగు దేశంపై దండయాత్ర చేయడం అస్సలు సరికాదు" అని ఈయూ చీఫ్ ఉర్సులా స్పష్టం చేశారు.

**'భారత్-ఐరోపా కారిడార్‌కు మేం ఓకే'**

"ఇప్పుడు ప్రపంచమంతా ప్రమాదం గుప్పిట్లో ఉంది. శక్తి కోసం జరుగుతున్న ఈ అత్యాధునిక పోరులో భారత్, యూరప్‌కు గొప్ప అవకాశం దాగి ఉంది. అందుకే ఇరుపక్షాలు భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉంది" అని ఉర్సులా పేర్కొన్నారు. "ఏ రకంగా చూసుకున్నా, ప్రస్తుత ప్రపంచ సవాళ్లకు స్పందించే విషయంలో వైవిధ్యమైన స్థానంలో భారత్, ఈయూ ఉన్నాయి" అని ఆమె చెప్పారు. కాగా, "భారత్ -పశ్చిమాసియా - ఐరోపా రోడ్ కారిడార్‌కు ఈయూ అనుకూలమే" అని ఈయూ చీఫ్ వెల్లడించారు.

**స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై పీయూష్ గోయల్‌తో చర్చలు**

భారత్, ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై భారత వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూశ్ గోయల్‌తో యూరోపియన్ వాణిజ్య, ఆర్థిక భద్రతా విభాగం కమిషనర్ మారోస్ సెఫ్కోవిక్ దిల్లీలో చర్చించారు. ఈ సమావేశం వివరాలతో పీయూష్ గోయల్ 'ఎక్స్'లో ఒక ట్వీట్ చేశారు. "స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ఎలాంటి దాపరికం లేకుండా, విశాల దృక్పథంతో చర్చలు జరిగాయి. భవిష్యత్తులోనూ ఈయూ-భారత్ విశ్వసనీయమైన వాణిజ్య భాగస్వాములుగా నిలుస్తాయి. పెట్టుబడుల విషయంలో కలిసికట్టుగా ముందుకు సాగుతాయి. మరిన్ని కొత్త శిఖరాలను అధిరోహిస్తాయి" అని ఆయన వెల్లడించారు. ఈ చర్చల్లో ఈయూ సారథి ఉర్సులా కూడా పాల్గొన్నారు.

**మార్చి 10 నుంచి 14 వరకు కీలక సమావేశాలు**

స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో ముడిపడిన కీలక అంశాలపై చర్చించేందుకు భారత్, ఈయూకు చెందిన సీనియర్ అధికారులు మార్చి 10 నుంచి 14 వరకు బెల్జియం రాజధాని బ్రస్సెల్స్‌లో భేటీ కానున్నారు. ఇరు పక్షాల అధికారులు ఈ అంశంపై సమావేశం కావడం ఇది పదోసారి.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకుపోయిన 8 మంది మృతి..!

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం(ఎస్ఎల్‌బీసీ)లో చిక్కుకున్న 8 మందిని రక్షించేందుకు రెస్క్యూ టీమ్స్ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. సొరంగంలో పైకప్పు కుప్పకూలి ఇప్పటికే ఐదు రోజులు గడువగా.ఈ ప్రమాదం నుంచి ఎవరూ ప్రాణాలతో బయటపడలేదని సమాచారం. ఎన్డీఆర్ఎఫ్, ఆర్మీ టాస్క్ ఫోర్స్, నేవీ మార్కోస్, ఎస్డీఆర్ఎఫ్, రాట్ మైనర్స్ వంటి రెస్క్యూ బృందాలు... సొరంగంలో కార్మికులు చిక్కుకున్నట్టుగా భావిస్తున్న ప్రదేశానికి చేరుకోవడానికి తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. బురద, ఉబికివస్తున్న నీరు, నిర్మాణ సామగ్రిని తొలగించుకుని ఘటన స్థలానికి చేరుకోవడం ఇబ్బందికరంగా మారింది. అయితే ఎట్టకేలకు రెస్క్యూ టీమ్స్... కార్మికులు చిక్కుకున్న ప్రదేశం సమీపం వరకు చేరుకున్నాయి. అయితే అక్కడ ఎవరినీ సజీవంగా కనుగొనలేకపోయినట్టుగా సమాచారం. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న 8 మంది కార్మికులందరూ మరణించినట్టుగా సంబంధిత వర్గాలు తెలిపాయి.అయితే ఆ ప్రాంతంలో పెద్ద ఎత్తున బురద, నీరు



ఉండటంతో... మృతదేహాలను బయటకు తీసుకొచ్చే ప్రక్రియ కూడా ఆలస్యమయ్యే అవకాశం ఉంది. ఈరోజు రాత్రి లేదా రేపు ఉదయానికి ఒకటి నుంచి రెండు మృతదేహాలను బయటకు తీసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి.సంబంధిత సమాచారం ప్రకారం... నీటిని బయటకు పంపడం జరుగుతుందని,

13.8 కిలోమీటర్ల ప్రదేశంలో 20 అడుగుల బురద, 13.4 కిలోమీటర్ల ప్రదేశంలో సుమారు 6 అడుగుల బురదను రెస్క్యూ బృందాలు గుర్తించినట్టుగా తెలుస్తోంది. సొరంగంలో చిక్కుకున్న కార్మికులు సంఘటన స్థలం నుండి డెడ్ ఎండ్ వైపు సొరంగంలోకి మరింత కొట్టుకుపోయి ఉండవచ్చని రెస్క్యూ బృందాలు అంచనా వేస్తున్నాయి.ఇక, తెలంగాణలోని నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సొరంగం-1 ఇన్‌లెట్ నుంచి దాదాపు 14 కిలోమీటర్ల లోపల శనివారం ఉదయం 8.30 గంటలకు పైకప్పు కూలిపడింది. ఈ ప్రమాదం జరిగినప్పుడు అక్కడ పనిచేస్తున్న 8 మంది అక్కడ చిక్కుకుపోయారు. వారిని రక్షించేందుకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఆర్మీ, సింగరేణి, ఇతర సహాయక బృందాలు తీవ్రంగా శ్రమించాయి. 2023లో ఉత్తరాఖండ్‌లో సిల్క్యారా సొరంగం కూలిపోయినప్పుడు కార్మికులను రక్షించడంలో సహాయం చేసిన ర్యాట్ మైనర్స్ ప్రత్యేక బృందం కూడా సహాయక చర్యలలో పాల్గొంది.

# కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సీఎం రేవంత్ లేఖ

పాటు కిషన్ రెడ్డిని కోరినట్లు ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర, దక్షిణ భాగాలతో పాటు రీజనల్ రింగు రైలు అవసరం, ప్రాధాన్యతను ప్రధానితో పాటు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి వివరించినట్లు తెలిపారు.

**కిషన్ రెడ్డితో చర్చించి లేఖ రాశాను :** ఏపీలోని బందరు పోర్టు నుంచి ఆర్ఆర్ఆర్ సమీపంలో ఏర్పాటు చేయనున్న డ్రైపోర్టుకు 17వేల కోట్ల రూపాయలతో గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మించాలని నితిన్ గడ్కరీ, కిషన్ రెడ్డిని కోరుతూనే ఉన్నట్లు ప్రస్తావించారు. హైదరాబాద్ సివరేజీ మాస్టర్ ప్లాన్, వరంగల్ భూగుర్భ డ్రైనేజీకి అనుమతులో కోసం కిషన్ రెడ్డితో చర్చించి లేఖ రాసినట్లు సీఎం తెలిపారు. సమాఖ్య స్ఫూర్తితో ముఖ్యమంత్రిగా ప్రధాని, కేంద్ర మంత్రులను కోరడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తరఫున వాటా భరించేందుకు ముందుకొచ్చినట్లు వివరించారు.

**కిషన్ రెడ్డి పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారు :** కేంద్ర మంత్రిగా 2019 నుంచి కొనసాగుతున్నందున రాష్ట్ర ప్రాజెక్టులను అనమతులు, నిధులు సాధించడం కిషన్ రెడ్డి నైతిక బాధ్యతగా లేఖలో రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. చెన్నై, బెంగళూరు మెట్రోకు ఆమోదం తెలిపిన కేంద్రం, తాము ఎన్నిసార్లు కోరినా హైదరాబాద్ మెట్రో రెండో దశను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గుజరాత్ సబర్మతీ, యూపీలో గంగా పునరుజ్జీవన ప్రాజెక్టును ప్రశంసిస్తూ వ్యాసాలు రాసిన కిషన్ రెడ్డి, మూసీ ప్రాజెక్టుపై మాత్రం విషం చిమ్మడం ద్వంద్వ వైఖరేనన్నారు. ఆర్ఆర్ఆర్, డ్రైపోర్టు, రీజనల్ రింగు రైలు విషయంలోనూ కిషన్ రెడ్డి పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారని, అదే విషయం ప్రస్తావిస్తే తాను అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నానంటూ, అడిగి హామీలు ఇచ్చారా అంటూ విమర్శించడం అభ్యంతరకరమన్నారు.

**ఎదురుదాడి చేయడం సమంజసం కాదు :** గతంలో జైపాల్ రెడ్డి, వెంకటస్వామి కేంద్ర మంత్రులుగా హైదరాబాద్ మెట్రో రైలు, సింగరేణి కార్మికుల పింఛను వంటి సౌకర్యాలను కల్పించి తమదైన ముద్ర



వేశారన్నారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం ప్రతిపాదించిన రాష్ట్ర ప్రాజెక్టులకు ఏ విధంగా సహకరిస్తారో చెబితే ప్రజలు సంతోషిస్తారు కానీ కేంద్ర మంత్రిగా ఏమీ సాధించలేదన్న ఒత్తిడితో ఎదురుదాడి చేయడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్రానికి సంబంధించిన లక్ష 63వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులకు అనుమతులు, నిధులు మంజూరుకు సహకరించాలని లేఖలో సీఎం కోరారు.

## వేసవిలో తిరుమలకు వచ్చే భక్తులకు టీటీడీ గుడ్‌న్యూస్



వేసవిలో తిరుమలను దర్శించుకునే భక్తులకు టీటీడీ గుడ్‌న్యూస్ తెలిపింది.తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో చలువ పెయింట్ వేయాలని సంబంధిత అధికారులను అదనపు ఈవో ఆదేశించారు. వేసవిలో తిరుమలను దర్శించుకునే భక్తులకు టీటీడీ గుడ్‌న్యూస్ తెలిపింది. ముఖ్యంగా విద్యాసంస్థలకు సెలవుల కారణంగా తిరుమలలో భక్తుల రద్దీ పెరిగే అవకాశముందని ముందు జాగ్రత్తగా పలు ఏర్పాట్లు చేస్తున్నామని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వెల్లడించారు.ఈమేరకు తిరుమలలోని అన్నమయ్య భవనంలో వేసవి సెలవుల యాత్రికుల రద్దీకి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. మొదటి ఘాట్ రోడ్డులోని అక్కగార్ల గుడి, శ్రీవారి సేవా సదన్, తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో చలువ పెయింట్ వేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.యాత్రికులకు అసౌకర్యం కలగకుండా విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. తగినంత లడ్డూల బఫర్ స్టాక్‌ను ఉంచాలని సూచించారు. యాత్రికుల కోసం ఓఆర్ఎస్ ప్యాకెట్లను తగినంత నిల్వ ఉంచాలని వైద్య అధికారులతో అన్నారు.రాబోవు వేసవిలో తిరుమలలోని అన్ని ప్రాంతాల్లో భక్తులకు అవసరమైన నీటిని సరఫరా చేసేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు లోకనాథం, రాజేంద్ర, భాస్కర్, ట్రాన్స్‌పోర్ట్ జీఎం శేషారెడ్డి, వీజీవోలు రామ్ కుమార్, సురేంద్ర, అధికారులు పాల్గొన్నారు.

## మొదటిపేజీ తరువాయి

# ఏపీ బడ్జెట్ బుక్‌లో కలర్ ఎక్కువ.. కంటెంట్ తక్కువ



ఏపీ బడ్జెట్ బుక్‌లో కలర్ ఎక్కువ.. కంటెంట్ తక్కువ అని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సెటైర్లు వేశారు. అప్పుల లెక్కలపై మీరు కరెక్టా..కాగ్ కరెక్టా కూటమి నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో బుగ్గన మీడియాతో మాట్లాడారు.అప్పుల లెక్కలపై కూటమి సర్కార్ చేస్తున్న సర్కస్ చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోందన్నారు. కూటమి సర్కార్ బడ్జెట్‌ను మసిపూసి మారేడుకాయ చేసింది. బడ్జెట్‌లో అప్పుల లెక్కలు మాయం చేశారు. 9నెలల్లోనే రికార్డ్ స్థాయిలో లక్షా 30వేల కోట్లకుపైగా అప్పులు ఉన్నాయని ఆరోపించారు.చంద్రబాబు ఎప్పుడు పీఠం ఎక్కినా రెవెన్యూ లోటు ఉంటుంది. సూపర్ సిక్స్‌లో ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేదు. సంపద ఎక్కడ సృష్టించారో నిజాయితీగా చెప్పగలరా? సంపద సృష్టి అంటే ఇదేనా. స్థూల ఉత్పత్తిపై కూటమి సర్కార్ పచ్చి అబద్ధాలు చెప్పింది. గత బడ్జెట్‌లో కేటాయించిన నిధులకే దిక్కులేదు.గతేడాది అన్నదాత సుఖీభవకు రూ.4,500కోట్లు కేటాయించారు.గతేడాది అన్నదాత సుఖీభవ ఎవరికైనా వచ్చిందా? రెండేళ్లు అన్నదాత సుఖీభవకు రూ.21వేల కోట్లు అవసరం. అన్నదాత సుఖీభవకు కేటాయించింది రూ.6300కోట్లే. హామీల అమలుకు టైమ్ టేబులంటూ ఏమీలేదని మండిపడ్డారు.

# ట్రంప్‌కు మరో బిగ్ షాక్..



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు విషయంలో ట్రంప్ నిర్ణయాన్ని నిలిపివేస్తూ యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి విలియం అల్సప్ ఆదేశాలు జారీ చేశారు. ఫెడరల్ ఉద్యోగుల తొలగింపు ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని తీర్పు వెల్లడించారు.అమెరికాలో ఫెడరల్ ఏజెన్సీల్లో ఉద్యోగులను తొలగించాలన్న ప్రభుత్వ చట్టవిరుద్ధమైన ఆదేశాలపై పలు యూనియన్లు, న్యాయవాద సంఘాలు దావా వేశాయి. దీనిపై తాజాగా యూఎస్ డిస్ట్రిక్ట్ కోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ జడ్జి విలియం అల్సప్ కీలక తీర్పును వెల్లడించారు. అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయాన్ని నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేశారు. పర్సనల్ మేనేజ్‌మెంట్ కార్యాలయానికి అలాంటి అధికారాలు లేవని స్పష్టంచేశారు. తొలగింపు ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకోవాలని చెప్పారు. దీంతో, ట్రంప్‌కు భారీ షాక్ తగిలినట్టు అయ్యింది.డొనాల్డ ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పలు సంచలన నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. అమెరికాలో అనవసర ఖర్చులను తగ్గించే ప్రణాళికలో భాగంగా ఫెడరల్ ఉద్యోగులను తొలగించాలని ట్రంప్ డోజ్ శాఖకు సూచించారు. ఈ మేరకు వివిధ శాఖల్లో ఉద్యోగులను తొలగించేందుకు ట్రంప్ ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకు సంబంధించి మార్చి 13లోగా ప్రణాళికలను అందించాలని ఆదేశించారు. ఉద్యోగుల తొలగింపుతో పాటు ఉద్యోగ స్థానాన్ని కూడా పూర్తిగా తొలగించాలని అందులో పేర్కొన్నారు. వీటి ఫలితంగా రానున్న రోజుల్లో ప్రభుత్వ పనితీరులో విస్తృత మార్పులు రావచ్చని అంచనా వేస్తున్నారు. ఇక, ఉద్యోగుల తొలగింపునకు సంబంధించి డొనాల్డ్ ట్రంప్ ఇదివరకే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు.

# మేం 'పింక్ బుక్' రాస్తున్నాం..



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రత్యర్థి పార్టీల నేతలకు, అధికారులకు వార్నింగ్ ఇచ్చారు. మేం పింక్ బుక్ రాస్తున్నాం. కార్యకర్తలపై దాడులు చేసిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టబోం' అని హెచ్చరించారు.నాగర్ కర్నూల్ జిల్లాలో శుక్రవారం బీసీల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ కవిత, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. 'బీసీలకు విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో 46 శాతం రిజర్వేషన్లకు వేర్వేరుగా 3 బిల్లులు పెట్టాలి. మూడింటికి ఒకే బిల్లు పెడితే కోర్టుల్లో న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తుతాయి.కాంగ్రెస్ చేపట్టిన కుల గణన సర్వే తప్పుడు తడకగా ఉంది. 2014 కేసీఆర్ జరిపిన సర్వేలో బీసీలు 52 శాతం ఉన్నట్లు తేలింది. నేటి కాంగ్రెస్ సర్వే 46 శాతం బీసీలు ఉన్నట్లు చెబుతోంది. స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచినా బీసీ హక్కులకు రాజ్యాంగ రక్షణ రాకపోవడం బాధాకరం. బీసీలకు రాజ్యాంగ రక్షణ కల్పించి ఉంటే అభివృద్ధిలో భారత్ అమెరికాను మించిపోయేది'అని వ్యాఖ్యానించారు.మరోవైపు, నాగర్ కర్నూల్ సొంత జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావుపై ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. 'సింగోటం ఆలయ అభివృద్ధి కోసం మాజీ సీఎం కేసీఆర్ రూ.15 కోట్లు కేటాయించారు. దేవుడికిచ్చిన డబ్బులను జూపల్లి కృష్ణారావు క్యాన్సిల్ చేయించారు. ఆలయ అభివృద్ధికి కేటాయించిన రూ.15 కోట్లను క్యాన్సిల్ చేయడం దారుణం. జూపల్లి కృష్ణారావు బీఆర్ఎస్ నాయకుల మీద కక్ష్య గట్టి కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. పలు హత్య కేసుల్లోని హంతకులకు కొమ్ము కాస్తున్నారు. జూపల్లి నియోజకవర్గానికి రావాలి. టూరిజం మంత్రిలా కాకుండా టూరిస్ట్‌లా వ్యవహరిస్తున్నారు. నియోజకవర్గానికి రావడం లేదు. మేం పింక్ బుక్ మెయింటైన్ చేస్తాం. కార్యకర్తలపై దాడులు చేసిన వారు నాయకులైనా, అధికారులైనా ఉపేక్షించేది లేదని' స్పష్టం చేశారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శనివారం 01 - 03 - 2025

# సద్గురు సంత్ సేవాలాల్ మార్గము సేవా మార్గమే - డా,మంత్రి సీతక్క



**ములుగు జిల్లా ప్రతినిధి తెలంగాణ సేన :** కేంద్రములో సద్గురు శ్రీ సంత్ సేవా లాల్ 286 వ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి వర్యులు సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ ములుగు జిల్లా కేంద్రములో సంత్ సేవా లాల్ గుడి నిర్మాణానికి స్థలం కేటాయించి నిధులు మంజూరు చేపించి త్వరలోనే పనులు ప్రారంభించడం జరిగిందని అదే కమ్యూనిటీ హాల్ ఇలా అన్ని విధులుగా అభివృద్ధి చేసుకుందాం అని మంత్రి గారు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం గిరిజన అభివృద్ధి కోసం వరాలు కురిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలుపుతూ సద్గురు శ్రీ సంత్ సేవా లాల్ 286 వ జయంతి ఉత్సవాలకు 2 కోట్లు కేటాయించడం జరిగిందని సేవాలాల్ ఎంచుకున్న భక్తి, విశ్వాసం, నమ్మకంతో వారి ఆశయాలని ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో పని చేయాలి రేపటి తరానికి సేవాలాల్ సేవలను అందించాలి చరిత్ర లేనిది వర్తమానం లేదు.. నేడు లేనిది రేపు లేదు చరిత్ర పునాదుల మీదే మన జాతి నిర్మితమవుతుంది సేవాలాల్ ఇచ్చిన శాంతి బోధనలు, సమానత్వం, అహింస స్ఫూర్తితో ముందుకు నడవాలి.ఆయన చూపిన సమాజ శాంతి కోసం బంజారాలు పనిచేయాలిబంజారాలను సంచార జీవితము నుంచి విముక్తి కల్పించిన మహనీయుడు సేవాలాల్ బంజారాల స్థిర నివాసం కోసం తండాలు ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి సేవలాల్ అని ఆ మహనీయుడి ఆశయాలను భవిష్య తరాలకు అందించడమే ఆయనకిచ్చే నివాళి పశ్చాత్య సంస్కృతి వెంటపడకుండా.. మనం మూలాలు మరవద్దు ఎంత ఎత్తుకు ఎదిగినా జాతి మూలాలు వేష భాషలను మర్చిపోవద్దు మూలాలు పోతే అస్తిత్వం దెబ్బతింటుంది అప్పుడు హక్కుల గురించి మాట్లాడే అవకాశం ఉండదు.మన జాతి గురించి మనం సగర్వంగా చెప్పుకోవాలి.ఆస్తులు హోదాలు కాదు..ఫ్రెండ్లీగా, ఎంత శాంతితో, ఎంత సోదర భవంతో బతుకుతున్నాం అన్నదే ముఖ్యంఐటీడీఏలు ఏర్పాటు చేసింది కాంగ్రెస్ గత సంవత్సరం గతంలో సబ్ ప్లాన్ నిధులు పక్క దారి పట్టాయని.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 17వేల కోట్ల ను ఎస్టీ సంక్షేమం కోసం కేటాయించింది.అన్ని వర్గాల ప్రజల అభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి వర్యులు సీతక్క అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానో త్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం లోని డిగ్రీ, ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

## విద్యా శాస్త్ర సాంకేతిక రంగాల ప్రోత్సాహమే అభివృద్ధికి మార్గం



**ములుగు జిల్లా ప్రతినిధి , తెలంగాణ సేన న్యూస్ :** ఏటూరునాగారం నందు స్థానిక ప్రభుత్వ డిగ్రీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా నందు క్విజ్ పోటీలు సైన్స్ ఎగ్జిబిషన్ సైన్స్ రంగోలి డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులుగా శీల్డ్ ప్రధానం చేశారు. అనంతరం డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగ అధిపతి %ణతీ. ణ%. నవీన్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు కళాశాల ప్రిన్సిపల్ %ణతీ. దీ%. రేణుక ఆధ్యక్షంలో నిర్వహించడం జరిగింది. ముందుగా రామన్ ఎఫెక్ట్ను కనుగొన్న సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ప్రిన్సిపల్ ప్రసంగిస్తూ %జ౦% రామన్ భౌతికశాస్త్ర రంగంలో ప్రపంచానికి ఒక క్రొత్త మార్గమును సూచించారని కొనియాడారు. అనంతరం భౌతికశాస్త్ర విభాగాధిపతి డాక్టర్. డి. నవీన్ మాట్లాడుతూ సివి రామన్ రామన్ ఎఫెక్ట్ను కనుక్కొని భౌతిక శాస్త్ర సాంకేతిక రంగంలో గొప్ప పరివర్తన తీసుకొచ్చారని పేర్కొన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా వరంగల్ నుండి విచ్చేసిన శ్రీ వెంగల్ రెడ్డి ( భౌతిక శాస్త్ర రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్) ప్రసంగిస్తూ ఈనాడు ప్రపంచంలో సైన్సు ప్రతి రంగంలో కీలకపాత్ర పోషిస్తుందని, సైన్స్ లేకుండా మానవ మనగడ కష్టతరం అవుతుందని పేర్కొంటూ, ప్రతి విద్యార్థి శాస్త్రీయ విషయాల పట్ల మక్కువ పెంచుకోవాలని అప్పుడే విద్యార్థులు శాస్త్రవేత్తలుగా మారతారని పేర్కొన్నారు. అలాగే పరిపాలకులు విద్యాశాస్త్ర సాంకేతిక రంగాల వైపు ప్రోత్సహిస్తే దేశం పురోగమిస్తుందని అప్పుడే సమాజంలో నెలకొన్న మూఢవిశ్వాసాలు ఈ సమాజం నుండి దూరమై అభివృద్ధి సాధ్యమవుతుందని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త వెంకటయ్య,కోఆర్డినేటర్ జ్యోతి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ కనీస్ ఫాతిమా, సంపత్, రమేష్, భాస్కర్, మున్ని,భావన, జీవవేణి, శేఖర్, అభిలాష్ లతో పాటు జడ్పీఎస్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసం సాంబశివరావు, సైన్సు ఉపాధ్యాయులు పొడెం సమ్మయ్య, శ్రావణ్ కుమార్, సులోచన, రజిత ఉపాధ్యాయులు సాంబయ్య, సుమన్, నాగరాజు, రవి శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి రైతులకు తగిన గిట్టుబాటు ధర కల్పించాలి

## సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండారు రవికుమార్




**తెలంగాణ సేన :** ఏటూరునాగారం మండలం రామన్నగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ రాష్ట్ర బృందం మిర్చి కల్లాలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు.సూడి క్రిష్ణ రెడ్డి, జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ, జిల్లా నాయకత్వం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బండారు రవికుమార్ మాట్లాడుతూ జిల్లాలో మిర్చి 25 వేల ఎకరాలలో సాగుతున్నదని గత రెండు సంవత్సరాలు నుండి మిర్చి రైతులు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. ప్రధానంగా మిర్చి రైతులు ఒక ఎకరాకు కవులు పేరుతో 30 నుండి 50 వేల రూపాయలు కౌలుకు తీసుకొని దాదాపు ఎకరాకు రెండు లక్షల రూపాయలు పైన పెట్టుబడి పెట్టి పంటలు పండిస్తే ఈరోజు ఒక్కరిద్దరు కు రైతులకు మాత్రమే గరిష్టంగా 20 కింటాలు వస్తుందని 15 క్వింటాలకు దిగుబడి దాటే పరిస్థితి లేదని పేర్కొన్నారు. మిర్చి వరంగల్,ఖమ్మం మార్కెట్లో క్వింటాలకు 12వేలు, 13000 మించి ధర పలకట్లేదని ఈ పరిస్థితి ఉంటే రైతులు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడి ఆత్మహత్య లు చేసుకోవలసి వస్తుందని పేర్కొన్నారు .కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో రైతులకు మద్దతు ధర చట్టం తేవాలని రైతు సంఘాలు పేర్కొన్న చట్టాన్ని అమలు చేయలేదని పేర్కొన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి ఒకటిన్నర రేట్లు అదనంగా మద్దతు ధర ఉండాలని పేర్కొన్న అది అమలు కావడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మిర్చి ధర విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని, ప్రభుత్వ కొనుగోలు సంస్థలైన మార్కెడ్, నాఫెడ్ ద్వారా క్వింటాలుకు 25 వేల రూపాయలు ఇచ్చి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఏటూరు నాగారం కేంద్రంగా కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చెయ్యాలి అని అయన డిమాండ్ చేసారు. లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలో మిర్చి రైతులు కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడ తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి, బిరెడ్డి సాంబశివ సిపిఎం జిల్లా కార్యదర్శి ,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి, ఎండి దావూద్ ,పొదిల్ల చిట్టిబాబు జిల్లా కమిటీ సభ్యులు ఎండి గఫూర్ పాషా, తీగల ఆగిరెడ్డి , జగటి చిన్న,తోకల రవి, ధనుష్, బాలు రైతులు బండారి నరసింహులు ,నూతక్కి రాంబాబు, గుండపు నాగులు, ఇర్సవడ్ల భాస్కర్, బండారి రంజిత్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమానికి సిద్ధం కావాలి - గుండగోని జయశంకర్ గౌడ్




**గట్టుప్పల్, ఫిబ్రవరి 28, తెలంగాణ సేన న్యూస్ :** జర్నలిస్టులకు ప్రయోజనం చేకూర్చే అక్రిడేషన్ కార్డుల జారీలో కోతలు విధించడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అవసరమైతే రోడ్డు ఎక్కి అయినా జర్నలిస్టుల హక్కులకు భంగం కలగకుండా ప్రత్యక్ష పోరాటాలకు టి యు డబ్ల్యూ జే హెచ్ -143 యూనియన్ ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధంగా ఉంటుందని సంఘం జిల్లా అధ్యక్షులు గుండగోని శంకర్ గౌడ్ అన్నారు.శుక్రవారం మునుగోడు నియోజకవర్గం జర్నలిస్టుల విస్తృతస్థాయి సమావేశం టీయూడబ్ల్యూజే హెచ్ -143 ఆధ్వర్యంలో గట్టుప్పల్ లోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.టీయూడబ్ల్యూజే ట్రేడ్ యూనియన్ కార్మిక సంఘం ఏ ఒక్క పార్టీకి వ్యతిరేకం, అనుకూలం కాదని, ఏ ప్రభుత్వం ఉన్నా జర్నలిస్టుల హక్కులకు భంగం కలగకుండా, వారి సంక్షేమం కోసం మాత్రమే పనిచేస్తుందని ఆయన వెల్లడించారు. తెలంగాణలో 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న ప్రభుత్వంతో జర్నలిస్టులకు అవసరమైన అనేక హక్కులను సాధించుకోవడం జరిగిందని, జర్నలిస్టుల సంక్షేమం కోసం నిధిని సమకూర్చుకొని కరోనా సమయంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు అండగా నిలిచి ఒక్కొక్క కుటుంబానికి రెండు లక్షల రూపాయలు సహాయం అందించడంతోపాటు, వారి పిల్లల విద్యాభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందని,, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులందరికీ అండగా నిలిచిన చరిత్ర టీయూడబ్ల్యూజే హెచ్ -143కి దక్కుతుందని గుండగోని జయశంకర్ గౌడ్ అన్నారు.జర్నలిస్టుల యూనియన్ ను పటిష్టవంతం చేయడానికి మండల స్థాయి నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తే వారం రోజుల్లోగా సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి యూనియన్ గుర్తింపు కార్డులు జారీ చేస్తామని తెలిపారు.మునుగోడు నియోజకవర్గంలోని చండూరు, నాంపల్లి, మరి గూడెం, గట్టుప్పల్, మునుగోడు, మండల కమిటీలను నూతన కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.సభ్యత్వం ఉన్నవారికి మాత్రమే కమిటీలలో చోటు కల్పించాలని గుండగోని జయశంకర్ గౌడ్ అన్నారు.జర్నలిస్టుల విస్తృతస్థాయి సమావేశానికి ఐజేయు జాతీయ కౌన్సిల్ మెంబర్ అవార్ భాస్కర్ కార్యక్రమానికి హాజరై జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడారు.సీనియర్ జర్నలిస్ట్ గాలెంక గురుపాదం మాట్లాడుతూ జర్నలిస్టులకు పైసా ఆదాయం లేకున్నా ఈర్ష స్వభావంతో కలిసికట్టుగా ఉండడం లేదని, ఐక్యత లోపిస్తే జర్నలిస్టుల ఉనికి ప్రమాదంలో పడుతుందని ఆయన హెచ్చరించారు.టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు పోలగోని లక్ష్మీకాంత్ గౌడ్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించి అందరి మన్ననలు అందుకున్నారు.ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గ టీయూడబ్ల్యూజే -143 నూతన కమిటీకి అధ్యక్షులుగా బొడ్డు సతీష్ గౌడ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కోడి రాములు ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా కామిశెట్టి యాదయ్యను ఎన్నుకున్నారు. త్వరలో పూర్తిస్థాయి కమిటీని ప్రకటిస్తామని నూతన అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు సతీష్ గౌడ్, కోడి రాములు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఎం గాలయ్య, శ్రీశైలం, రామస్వామి, జి వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్, ఐజేయు జాతీయ కౌన్సిల్ మెంబర్ ఆవారు భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీకాంత్ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు గాలెంక గురుపాదం, ఎం గాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేరు రిజిస్టార్ సంఘుల ఐక్య వేదిక ( జె. ఎ. సి ) ఆధ్వర్యంలో మేరు టైలర్స్ డే వేడుకలు

**బి. సి లు అంటే ఓటు వేసే యంత్రాలు కాదు రేపటి తెలంగాణని పాలించే నాయకులం**

**మేరు ఫెడరేషన్ కి 500 కోట్ల రూపాయలు కేటాయించాలి**

**జాతీయ బి. సి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**






**ఎల్ బి నగర్, తెలంగాణ సేన న్యూస్ :** కొత్తపేట బాబు జగ్జీవన్ రామ్ భవన్ నందు ఘనంగా మేరు రిజిస్టార్ సంఘుల ఐక్య వేదిక ( జె. ఎ. సి ) ఆధ్వర్యంలో మేరు టైలర్స్ డే వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథి గా జాతీయ బి. సి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మేరు జాతి ఎంతో గొప్పది మేరు జాతిలో పుట్టిన ప్రతి బిడ్డ కేవలం కుట్టడం వరకు మాత్రమే పరిమితం కాకుండా సమాజ అభ్యున్నతి కి మరియు జాతి కి రావాల్సిన ఆర్థిక సంపదను దక్కించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని జాతి ఆర్థికంగా, రాజకీయం, ముందుకువెళ్ళాలిన ఆవిష్యకత ఉంది అన్నారు రానున్న రోజుల్లో మేరు ఫెడరేషన్ కి చైర్మన్ నియమించి 500 కోట్లు కేటాయించి మేరు జాతికి మేలు చేయాలి అని అలానే గవర్నర్ కోట లో ఎం. ఎల్. సి స్థానాలను మేరు జాతి బిడ్డ లకు కేటాయించి ప్రభుతం బి. సి బిడ్డలపై ఉన్న ప్రేమ వ్యక్తపరచాలని ప్రజాస్వామ్యం ని కాపాడాలని అని వాక్యాణించారు భవిష్యత్తు లో మేరు ప్రజానీకం కొరకు బి. సి సంక్షేమ సంఘం ఎల్లవేళలా అన్ని విధాలుగా అండ దండగ ఉంటుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో లో బి. సి ఇంటలెక్చ్యువల్ ఫోరమ్ చైర్మన్ చిరంజీవులు,జాతీయ బి. సి విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాటికొండ విక్రమ్,మహబూబ్నగర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగపురం రాజయ్య, జవహర్ నగర్ కార్పొరేటర్ మునగాల సతీష్, బార్ కౌన్సిల్ మెంబెర్ ఫానిద్ర భార్గవ్, జె. ఎ. సి ట్విన్ సిటీస్ చైర్మన్ సింగు విష్ణు, జె. ఎ. సి అడ్వకేట్ మునిగాల రమేష్, జె. ఎ. సి చైర్మన్ మునిగాల రామ్, కమిటీ సభ్యులు, అడ్వకేట్ రాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# సనత నగర్ నియోజకవర్గం, బన్సీలాల్ పేట్ డివిజన్ లోని చాచా నెహ్రూ నగర్ కమ్యూనిటీ హాల్లో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు



**తెలంగాణ సేన :** జనహిత సేవా ట్రస్ట్, కిమ్స్ ఫౌండేషన్ అండ్ రీసర్చ్ సెంటర్, రెయిన్ బో హెూమ్స్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ కేర్ అండ్ లర్నింగ్ సెంటర్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిబిరాన్ని బన్సీలాల్ పేట్ కార్పొరేటర్ శ్రీమతి కె. హేమలత లక్ష్మీపతి ప్రారంభించారు.పేద ప్రజలు నివసిస్తున్న బస్తీలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆమె సూచించారు. ఈ శిబిరంలో కిమ్స్ ఆస్పత్రి నుండి వచ్చిన జనరల్ ఫిజీషియన్, ఆర్థోపెడిక్, గైనకాలజీ, పీడియాట్రిక్స్ వైద్యులు 170 మందికి బిపి, షుగర్ పరీక్షించి, వైద్య సలహాలు, మందులను ఉచితంగా అందజేశారు. మోకాలు, నడుము నొప్పి ఉన్నవారికి ఫీజియోతెరపిస్ట్ శ్రీనివాస్ ఎక్సర్సైజ్ లను చూపించారు.భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పరీక్షించి, రక్తహీనత ఉన్న వారికి ఐరన్ టాబ్లెట్లను అందజేశారు. రెయిన్ బో ఫౌండేషన్ ఇండియా, సీనియర్ మేనేజర్ శ్రీలత, సిటీ డెస్క్ కోఆర్డినేటర్ క్రాంతి కిరణ్, ప్రాజెక్టు ఇంచార్జ్ సుజాత, సిబిసి కోఆర్డినేటర్ సంధ్యారాణి, టీచర్ వెంకటలక్ష్మి, కిమ్స్ ఆస్పత్రి కోఆర్డినేటర్ విక్రం, జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధి వేంకట నారాయణ, కోఆర్డినేటర్ నర్సింగ్ రావు,సీనియర్ జర్నలిస్ట్ చంద్రశేఖర్, స్థానిక నాయకులు కే. లక్ష్మీపతి, విజయ్ శంకర్, విజయ్ పాల్, జావేద్, అన్వర్, దినేశ్, రమేష్, టి రాజశేఖర్ రెడ్డి వై సురేష్ కుమార్, ఎస్ సి ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డి సుదర్శన్ బాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు అరికట్టడమే ధ్యేయం

## సూపర్వైజర్,డి,అనితా, కమ్యూనిటీ మొబిలైజర్ చిత్తారి సోమన్న



**మహుబుబాబాద్ జిల్లా రూరల్ తెలంగాణ సేన :** శుక్రవారం రోజున బాల్యవివాహాలు లేని భారతదేశాన్ని బాల కార్మికులు లేని భారతదేశాన్ని నిర్మిద్దాం మని నేరడ అంగన్వాడి సెక్టార్ మీటింగ్ చింతపల్లి గ్రామంలో కురవి మండల కమ్యూనిటీ మొబిలైజర్ చిత్తారి సోమన్న అధ్యక్షన జరిగిన అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా సూపర్వైజర్,డి,అనితా పాల్గొని మాట్లాడుతు జస్ట్ ఫర్ రైట్స్ చిల్డ్రన్ షేర్ ఎన్జీవో సంయుక్తంగా బాలల హక్కుల బాల్యవివాహాల నిర్మూలన పై అవగాహన చేయడం మంచి కార్యక్రమని అది మన అందరి బాధ్యత అని బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాల గురించి బాల కార్మికులు లేని భారతదేశాన్ని నిర్మిద్దామని మానవ అక్రమ రవాణా బాలికలపై లైంగిక వేదింపులు అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు బాలికలకు ఇబ్బందులు ఎదురైతే టోల్ ఫ్రీ నెంబర్ల 1098 ,100,కాల్ చేయాలని, మాట్లాడుతు పోస్టర్ ఆవిష్కరణ కూడా చేయడంతో అందరితో ప్రతిజ్ఞ చేపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో షేర్ ఎన్జీవో కౌన్సిలర్, శ్రీలత అంగన్వాడీ టీచర్స్. శ్రీదేవి,హేమలత, రాజేశ్వరి, జ్యోతి, నాగేంద్ర రేవతి, విజయలక్ష్మి, సుగుణ. తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో బండలాగుడు పోటీల్లో ఎమ్మెల్యే మాతృమూర్తి తల్లి జానంపల్లి శశికళ రెడ్డి పాల్గొన్నారు



**తెలంగాణ సేన :** మహబూబ్ నగర్ మిడ్జిల్ మండలంలో వేముల గ్రామంలోని నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ శివాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు నిర్ణయించిన బండలాగుడు పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన జడ్చర్ల ఎమ్మెల్యే గారి మాతృమూర్తి జానంపల్లి శశికళ రెడ్డి గారు.బాదేపల్లి చైర్ పర్సన్ తంగెళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి గారు. పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే అనుతి రెడ్డి గారు మొదటి బహుమతి అందిస్తున్న 1, 10,116/- రూపాయలు దేవాలయ కమిటీకి అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కెసిఆర్‌ను కలిసిన మాజీ కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మూడవ వార్డు తాజా మాజీ కౌన్సిలర్, లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య , ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి తో కలిసి శుక్రవారం ఎర్రవల్లిలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ను వారి వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మర్కంటి కనకయ్య మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి కోసం కేసీఆర్ ఎన్నో నిధులు కేటాయించారని, వారి హయాంలో గజ్వేల్ నియోజక వర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, అన్నారు, అలాగే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ రాజకీయాల గురించి చర్చించారని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలని, ముదిరాజులు రాజకీయంగా ఎదగాలని, కెసిఆర్ తెలిపారని అన్నారు, అన్ని విధాల అండగా ఉంటాను అని భరోసా ఇచ్చారని అన్నారు.

# ఎస్ పి కాలేజీలో సైన్స్ డే ఉత్సవాలు



**సనత్ నగర్, తెలంగాణ న్యూస్, ఫిబ్రవరి 28 :** పద్మారావు నగర్ లోని సర్దార్ పటేల్ కళాశాలలో జాతీయ సైన్స్ డే సందర్భంగా శుక్రవారం సై - రైన్ 2025 పేరుతో శిబిరం నిర్వహించారు. లైఫ్ సైన్సెస్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరానికి టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ నుండి వచ్చిన సైంటిఫిక్ ఆఫీసర్ రజనీష్ దొంతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మానవాళి సంక్షేమానికి ఉపయోగపడే సైన్స్ ఆవశ్యకతను, తాజా ప్రయోగాలను, సైన్స్ గొప్పతనాన్ని ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్, ఎలోక్యూషన్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఎస్పీ కళాశాల పాలకమండలి చైర్మన్ హరినాథ్ రెడ్డి, కార్యదర్శి రంగారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ హేమలత,వైస్ ప్రిన్సిపల్ అమర్నాథ్ శర్మ, లైఫ్ సైన్సెస్ డిపార్ట్మెంట్ హెచ్ఓడి ఎం.రజని ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉమామహేశ్వర కళ్యాణ మహోత్సవం



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం అంగడి కిష్టాపూర్ గ్రామంలో వెలసిన పురాతన ఆలయం శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి శుక్రవారం శ్రీ ఉమామహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్ డీ సి మాజీ చైర్మన్ ప్రతాపరెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి, తాజా మాజీ వైస్ ఎంపీపీ మంద బాలారెడ్డి, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్, మాజీ సర్పంచ్ లక్ష్మీ రాములు గౌడ్, శ్రీ ఉమామహేశ్వర ఆలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ అందరికీ శ్రీ ఉమామహేశ్వర స్వామి అనుగ్రహం ఉండాలని, స్వామివారి బ్రహ్మోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ, కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి స్వామివారి కృపాకటాక్షాలు ఉంటాయని, పురాతన ఆలయం శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలకు సహకరించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పురోహితులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.





## ఆరుట్ల నిక్షిత్‌కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు


**తెలంగాణ సేన :** ఈరోజు జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న ఆరుట్ల శిరీష - రాజు యాదవ్ దంపతుల ముద్దుల తనయుడు ఆరుట్ల నిక్షిత్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలని చదువులో ఉన్నత స్థాయిలో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, అక్క: ఆరుట్ల సహస్ర యాదవ్ మరియు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.


# భానుమూర్తి మన ప్రాణ దీప్తి!


















సూర్యుడు అనంత చైతన్య స్వరూపుడు. అఖండ శక్తి సమన్వితుడు. కాలాన్ని నడిపించేదీ, కాల గమనాన్ని శాసించేదీ ఆయనే. గూటిలోని గువ్వపిట్టను మేల్కొలిపేదీ, నిద్రపుచ్చేదీ ఆయనే. మనలో జఠరాగ్నిని రగిల్చేదీ, కడుపు నింపేదీ కూడా ఆ ప్రత్యక్ష దైవమే. చెట్టూ పుట్టా జనమూ జలమూ అన్నిటికీ భాస్కరుడే బలం. అంతెందుకు, అవతార పురుషుడైన రామచంద్రుడికే అలసిన వేళ ఆలంబన అయ్యింది అద్భుతమని చెప్పుకోదగ్గ ఆదిత్య హృదయం. భానుడు సాక్షాత్తూ వేద స్వరూపుడు అంటుంది మంత్రం. ఆయన అనుగ్రహం అక్షయం. అందుకే ఆయన కదిలితే పండుగ. ఆయన మరలితే పర్వం. పన్నెండు రాశుల్లోనూ సంచరించే సూర్యుడు ఇప్పుడు మకర రాశిలో ప్రవేశిస్తున్నాడు. ఆ సందర్భాన్నే మకర సంక్రాంతిగా ఊరూవాడా జరుపుకొంటుంది. ఆయన ప్రసాదమైన ధాన్యపురాశుల్ని ముంగిట నింపుకొని ఆనందపు హేలలో మునిగితేలుతుంది. కాలగతి ఉత్తరాయణ పుణ్యకాలంలోకి అడుగిడుతున్న వేళ.. ఆ అక్షయ మూర్తికి అక్షర నీరాజనమిది. సప్తాశ్వ రథ ఆరూఢుడై భానుడు కదలి వస్తుంటే తెలిమంచు తెరలు తీస్తుంది. ఇలాతలం ఆప్యాయంగా ఆహ్వానం పలుకుతుంది. భోగిమంట ధూపమేస్తుంది. కళ్లాపి చప్పుళ్లు జేగంటలు మోగిస్తాయి. సప్తవర్ణాల ముగ్గులు బంగారు కిరణాలతో జతకూడి, సంరంభ సమాయత్తం చేస్తాయి. గొబ్బిళ్లు, చిక్కుళ్లు, రేగిపళ్లు సవినయంగా స్వాగతాంజలి ఘటిస్తాయి. సంక్రాంతి పండుగ అచ్చంగా సూర్యుడి పండుగే. సకల శుభంకరుడూ, సర్వ మంగళుడూ అయిన సూర్యుడు మరిన్ని మంగళాలను కలిగించే కాలానికి ప్రారంభం ఇది. అందుకే ప్రకృతినీ, మనిషినీ మమేకం చేస్తూ వేడుక చేసుకుంటాం ఇప్పుడు. నిరంతర చైతన్యశీలి అయిన సూర్యభగవానుడు మకర రాశిలో ప్రవేశించి, తన రథ గమనాన్ని ఈ రోజు ఉత్తర దిశగా మళ్లిస్తాడు. ఉత్తర దిశకు కుబేరుడు అధిపతి. దిక్కుల్లో ఉత్తమైనదిగా దీనికి పేరుంది. అందుకే ఈ సమయం ఉత్తరాయణ పుణ్యకాలమైంది. ఈనాటి నుంచే దేవతలకు పగలు ప్రారంభమవుతుంది. ఇప్పటినుంచి దక్షిణాయనం ప్రారంభమయ్యే వరకూ వారికి ఉదయ సమయం. అందుకే ఈ నెలల్లో పండుగలు ఎక్కువ. ఆధ్యాత్మిక ఉపాసకులకు పరమోత్తమ కాలం. దేవతల అనుగ్రహం మెండుగా లభించే ఈ సమయాన భానుడు ప్రచండుడుగా వెలుగులు విరజిమ్ముతుంటాడు. అనంతవిశ్వం నుంచి ఆధ్మాత్మిక తరంగాలను ఆయన కిరణాల ద్వారా జనులందరిపైనా కురిపించి తరింపజేస్తాడు.

### ఆయన రాకపోతే అంతమే

సూర్యుడు కాల స్వరూపుడు. సమయమూ భానుడూ వేరు వేరు కాదు. ఆదిత్యుడు ఆలస్యంగా ఉదయించే కాలాల్లో గడియారాలను ఓ గంట వెనక్కి మళ్లించడాన్నీ, ఆయన తొందరగా వచ్చే సమయాన వాటిని మళ్లీ అదే గంట

వ ు ు ం ద ు క ు

జరపడాన్నీ పాశ్చాత్య దేశాల్లో మనం గమనిస్తున్నాం. అంటే సూర్యుడి రథ చక్రానికి సమాంతరంగా గడియారం ముళ్లు నడుస్తాయి. నడవాలి కూడా! ఎందుకంటే, మనలో జీవశక్తిని మేల్కొలిపే ఆయన కిరణ శక్తి లేకపోతే శరీరం ఎలా పనిచేస్తుంది? అలాగని ఒక్క రోజూ, ఒక్క నిమిషమైనా ఆయన ఆలస్యం చేసిన దాఖలాలూ కనిపించవు. ఆ విషయం సూర్యోదయ సూర్యాస్తమయ సమయాలను పరిశీలిస్తే తేటతెల్లం అవుతుంది. ఏడాదిలో ఒక రోజు ఒక చోట ఎన్నింటికి ఉదయించి, ఎన్నింటికి అస్తమిస్తాడో మళ్లీ అదే రోజు ఠంచనుగా అదే సమయానికి తూరుపు వేదిక మీద వెలుగుల పువ్వుగా వికసిస్తాడు. అంటే 2025 జనవరి 1వ తేదీన హైదరాబాద్‌లో సూర్యోదయం 6:46 గంటలకు అయితే, 2035, 2050 అయినా సరే జనవరి ఒకటో తేదీ సూర్యోదయం 6:46 గంటలకే ఉంటుంది. అలాగే అస్తమయమూ. ఆ రోజు 5:53 సూర్యాస్తమయం అయితే మళ్లీ జనవరి 1 ఎప్పుడు వచ్చినా అదే సమయానికి పడమటి రేవున పయనమైపోతాడు. అంత నిక్కచ్చిగా ఉండబట్టే కాలాలు సక్రమంగా సాగుతున్నాయి. పంటలు పండి మనుషుల ఆకలి తీరుతున్నది. అదే సూర్యుడు ఒక్క 3 రోజులు కనిపించకపోతే వాయు మండలంలోని జలం ఘనీభవించి మంచు తుపాను చెలరేగుతుంది. భూమి అంతా అమాంతంగా చల్లబడిపోయి సమస్త ప్రాణికోటి అంతరించిపోతుంది. నిరంతరం ప్రభవించే వెచ్చటి కిరణాలతో మనల్ని చల్లగా కాపాడుతున్నాడు కనుకనే ఆయన ప్రత్యక్ష నారాయణుడు. భారతీయులు, భారతదేశం లాంటి పదాల్లోనే ఇక్కడి ప్రజలకు సూర్యుడు అంటే ఎంతో ప్రీతి అన్న విషయం దాగి ఉంది. భా అంటే ప్రకాశం, వెలుగు అనే అర్థాలున్నాయి. రతము అంటే ప్రేమ, ప్రీతి, మక్కువ. అలాగే భరతుడు అంటే అగ్నిహోత్రుడు. అంటే సూర్యుడే. భారతీయులు అంటే వెలుగు పైన మక్కువ కలిగిన వారు అని అర్థం. వెలుగు మరోపేరు అఖిల విద్యలకున్ అంటుంది శాస్త్రం. విద్యల మీదా, ఇంకా లోతుకు వెళితే జ్ఞానం మీదా మక్కువ కలిగిన వారు భారతీయులు. అందుకే భారతదేశం జ్ఞానభూమి అయింది. ఆ వెలుగుకు ప్రత్యక్ష స్వరూపుడు సూర్యుడు. అందుకే మన దగ్గర సూర్యుడికి దివాకర్, ప్రభాకర్, భాను, రవి, భాస్కర్, సూర్య, ఆదిత్య, తేజస్వి, సవిత, మిత్ర, అర్క, మార్తాండలాంటి పేర్లు లెక్కకు మిక్కిలి ఉంటాయి. ప్రపంచ వ్మాయంలో సూర్యుడికి ఇన్ని పేర్లు మరెక్కడా కనిపించవు. అదీ భారతీయులకు భానుడి మీద ఉన్న ప్రీతి. మన దేశంలో ఇప్పటికీ సూర్యుడిని చూడనిదే భోజనం ముట్టని వాళ్లు ఉన్నారు. మన దగ్గర వేదకాలంలోనే భూమికి సూర్యుడి నుంచి ఉన్న దూరాన్ని సుస్పష్టంగా లెక్కవేశారు. భూమి నుంచి 14.98 కోట్ల కిలోమీటర్ల దూరంలో ఉన్న సూర్యుడి కిరణాల ప్రయాణ వేగం ఒక సెకనుకు 3 లక్షల కిలోమీటర్లు, అవి భూమిని చేరడానికి పట్టే కాలాన్ని 8 నిమిషాలుగా అంచనా కట్టారు ఖగోళ శాస్త్రవేత్తలు. ఇక్కడ భారతీయులు పరమ పవిత్ర గ్రంథంగా భావించే రామాయణంలోని ఓ విషయాన్ని చెప్పుకోవాలి. బాల్యంలో హనుమంతుడు నారింజ రంగులోని సూర్యుణ్ని చూసి పండు అనుకుని, తిందామనే ఉద్దేశంతో అక్కడికి ఎగిరి వెళ్లాడట. అందుకోసం ఆయన వెళ్లిన దూరాన్ని, 'యుగ సహస్ర యోజన పరభాను' అని తులసీదాస్ హనుమాన్ చాలీసాలో చెబుతారు. దీన్ని లెక్క కడితే 'యుగం.. 12000 ఏళ్లు, సహస్రం.. 1000, యోజనం.. 8 మైళ్లు, మైలు 1.6 కిలోమీటర్లు వెరసి దాదాపు 15 కోట్ల కిలోమీటర్లు. ఇది 'భూమి నుంచి సూర్యుడికి ఉన్న దూరం 14.98 కోట్ల కిలోమీటర్లు' అని శాస్త్రవేత్తలు చెబుతున్న లెక్కకు అటూ ఇటుగా సరిపోతుంది.

### నెలకో సూర్యుడు

సనాతన హైందవ సంప్రదాయంలో సూర్యోపాసనకు ప్రత్యేక స్థానముంది. పంచాయతనాల్లో సౌరం ఒక ఆరాధనా పద్ధతి. అందులో సూర్యుడే ప్రధాన దేవత.

'నమస్సవిత్రే జగదేకచక్షుషే జగత్ప్రసూతి స్థితినాశహేతవే
త్రయీమయాయ త్రిగుణాత్మధారిణే విరించి నారాయణ శంకరాత్మనే'

'జగత్తుకు నీవే కన్ను. సృష్టి స్థితి లయలకు కారకుడివి. సత్వ రజో తమో గుణాలూ నీలోనే ఉంటాయి. బ్రహ్మ విష్ణు మహేశ్వరుల సమైక్య మూర్తీ నమోస్తుతే' అంటూ ప్రార్థిస్తాం. భానుడు త్రిమూర్తుల సమైక్య రూపం కాబట్టే ప్రభాతంలో బ్రహ్మగా, మధ్యాహ్నం వేళ శివ స్వరూపుడిగా, సాయం సంధ్యలో విష్ణు రూపుడిగా కొలుస్తాం. భవిష్య, మార్కండేయ, బ్రహ్మాండ, విష్ణు పురాణాల్లో సూర్యమండల వర్ణన అద్భుతంగా ఉంటుంది. రామాయణ, మహాభారతాల్లో అనేక చోట్ల సూర్యుడి ప్రస్తావన కనిపిస్తుంది. ప్రశ్న, తైత్తరీయ, ఛాందోగ్య, బృహదారణ్యకాది ఉపనిషత్తులూ ఆయన్ను అమిత బలవంతుడిగా చూపించాయి. అసలు వేదమంతా కలుపుకొంటే సూర్యమండలమే. సూర్యుడి జననానికి సంబంధించి పురాణేతిహాసాల్లో పలు రకాల కథలు ఉన్నాయి. బ్రహ్మపురాణం ప్రకారం కశ్యప ప్రజాపతి, అదితి దంపతులకు సూర్యుడు జన్మించాడు. తల్లి కడుపులో ఉండగా సూర్యుడి వేడి వల్ల గర్భం విచ్ఛిన్నమవుతుంది. దైవానుగ్రహంతో ఆ గర్భం నుంచే సూర్యుడు ప్రభవించాడంటారు. అందుకే సూర్యుడిని మృతాండుడు, మార్తాండుడు అనే పేర్లతో పిలుస్తారు. సూర్యుడు ఒక్కడిగా కనిపించినా ఆయన చుట్టూ పెద్ద పరివారమే ఉంటుంది. ఏడు విభిన్న గణాలు ఉంటాయందులో. అందులో ద్వాదశ ఆదిత్యులు కూడా ఉన్నారు. మహాభారతం ప్రకారం.. వీళ్లంతా కశ్యప, అదితి సంతానమే. వీరి పేర్లు ధాత, మిత్ర, అర్యమ, ఇంద్ర, వరుణ, అంశు, భగ, వివస్వంత, పూష, సవిత, త్వష్ట, విష్ణు. వీళ్లు పన్నెండు మాసాల్లో సూర్యుడి శక్తిని పన్నెండు రకాలుగా భూమికి అందిస్తారు. ఇక మిగిలిన ఆరు గణాలు అప్సరస, రుషి, అసుర, సర్ప, యక్ష, గంధర్వులు. మొత్తంగా ఒక్కో సూర్యుడితో కలిసి వీళ్ల గణాల నుంచి ఒక్కొక్కరు ఒక్కో నెలను పరిపాలిస్తారు. ఆ కారణంగానే మాసాలు మారుతున్న కొద్దీ ప్రకృతితో మన అనుభూతీ విభిన్నంగా ఉంటుంది.

### సీతమ్మ మనసుకు మందు

పవళించే భువనాలను తన పావన కిరణ స్పర్శతో మేలు కొలుపుతాడు భానుడు. ఆయన సరిగ్గా కనిపించని రోజు శరీరాన్ని బద్ధకం ఆవరిస్తుంది. రోజులపాటు భానుడి ప్రతాపం తగ్గిందా అది కుంగుబాటుగానూ మారుతుంది. అమెరికాలాంటి దేశాల్లో చలికాలంలో ప్రతి 10 మందిలో నలుగురిని మానసికమైన దిగులు ఆవరిస్తున్నదని అమెరికన్ సైకియాట్రీ అసోసియేషన్ ఒక అధ్యయనంలో వెల్లడించింది. అంతేకాదు తీవ్రమైన కుంగుబాటు, బైపోలార్ డిజార్డర్‌లాంటి సమస్యల బారిన పడుతున్న వారి సంఖ్యా తక్కువేం కాదు. ఐరోపా దేశాల్లోనూ ఈ సమస్య పెద్ద స్థాయిలోనే కనిపిస్తుంది. సూర్యరశ్మి సరిగ్గా సోకకపోతే శరీరంలో మెలటోనిన్, సెరటోనిన్ హార్మోన్ల స్థాయుల్లో తేడా రావడమే దీనికి కారణం. ఇవి నిద్రను, మనసుని ప్రభావితం చేస్తాయి. ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు సూర్యరశ్మి లేదా అంతకు సమానమైన కాంతి కలిగిన ప్రత్యేక లైట్లతో దీనికి 'లైట్ థెరపీ' అనే చికిత్స చేస్తారు. మొత్తంగా చెప్పాలంటే మానసిక సమస్యలకూ సూర్యుడే మందు. ఈ విషయం రామాయణంలో సీత విషయంలోనూ కనిపిస్తుంది. సీతను క్షోభకు గురిచేయాలని భావిస్తాడు రావణుడు. రామలక్ష్మణుల మాయా తలలను తెచ్చి, యుద్ధంలో చంపానంటూ ఆమె ముందుంచుతాడు. వాటిని చూసి కంపించిపోతుంది సీత. తీవ్ర దుఃఖితురాలైన ఆమెతో అసలు నిజాన్ని చెబుతుంది విభీషణుడి కూతురు. అది అబద్ధమని తెలిసినా ఆమె దిగ్భ్రమ నుంచి బయటికి రాలేకపోతుంది. ఆ శోకం నుంచి విముక్తి పొందేందుకు ధ్యానంలోకి వెళుతుందామె. ప్రభాకరుడిని ఆశ్రయించు అంటూ మది నుంచి వచ్చిన సూచనతో సూర్యుడికి నమస్కారం చేస్తుంది. ఆ విధంగా కుంగుబాటు నుంచి బయటపడిందట. అంతేకాదు, అవసరమైనప్పుడు అనన్య సామాన్యమైన బలాన్నీ సూర్యుడు అందిస్తాడు. అజ్ఞాత వాసంలో ఉన్నప్పుడు ద్రౌపదిని చూసి మోహిస్తాడు కీచకుడు. ఏదో ఒక సాకుతో తన మందిరానికి రప్పించుకుంటాడు. అక్కడికి వెళ్లవలసిన తప్పని పరిస్థితి ఏర్పడ్డప్పుడు సూర్యుడికి నమస్కారం చేసుకుంటుంది ద్రౌపది. అప్పుడు తన గణాల్లోంచి ఓ రాక్షసుడిని ఆమె వెంట అదృశ్య రూపంలో పంపుతాడు ప్రత్యక్ష నారాయణుడు. అంతే కీచకుడు ద్రౌపది చేయి పట్టుకోగానే చప్పున దూరి తన పని పూర్తిచేస్తాడు. మహా బలవంతుడిగా పేరున్న కీచకుడు కూడా ద్రౌపది చేయి విదల్చగానే ఆమడదూరంలో ఎగిరిపడి, వణికి పోతాడు.

### సూర్యకాంతికీ బీఎంఐకీ సంబంధం

సూర్యకాంతికీ, మనం ఎత్తుకు-వయసుకు తగ్గ బరువు ఉండటానికీ సంబంధం ఉందని కొన్ని అధ్యయనాలు నిరూపిస్తున్నాయి. బాడీమాస్ ఇండెక్స్ (బీఎంఐ)గా పిలిచే ఇది చాలా కోణాల్లో మనం ఎండలో ఉండటం మీద ఆధారపడుతుంది. విటమిన్-డి అన్నది జీవక్రియ (మెటబాలిజం) బాగా జరగడానికి, తిన్న ఆహారంలోని క్యాలరీలు ఖర్చు అవ్వడానికి తోడ్పడుతుంది. విటమిన్-డి లోపం ఉన్న పిల్లల్లో జీవక్రియావేగం మందగించి ఊబకాయం తలెత్తుతున్నదట. మన శరీరంలోని లెప్టిన్ అనే హార్మోన్ ఆకలి లేదా, కడుపు నిండిన భావనలను నియంత్రిస్తుంది. ఇది సక్రమంగా విడుదలై పనిచేయడానికి సూర్యకాంతి సహకరిస్తుంది. ఉదయ, సాయంత్రాల్లో ఎండలో ఉండటం వల్ల బరువు నియంత్రణలో ఉండటం, గుండెజబ్బులు వచ్చే అవకాశం తగ్గడాన్ని జంతువుల మీద చేసిన వివిధ ప్రయోగాల్లో గుర్తించారు. రోగనిరోధక శక్తిని పెంచేందుకు సూర్యరశ్మి ఎంతగానో సహకరిస్తుంది. మెదడు ఏకాగ్రంగా పనిచేయడానికీ, మనసు ఆహ్లాదంగా ఉండటానికీ ఇదే కీలకం. శరీర గాయాలను మాన్పడంలోనూ ఎండ ప్రధాన పాత్ర పోషిస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఆస్తమాలాంటి ఎముక, శ్వాస సంబంధ వ్యాధుల నివారణకూ ఇది ఎంతగానో తోడ్పడుతుంది. ఇన్ఫెక్షన్లను దరిచేరనీయకుండా చేయడమే కాదు, మనలోని రకరకాల హార్మోన్లను నియంత్రణలో ఉంచేందుకూ ఇది మూలంగా పనిచేస్తుంది. అందుకే 'ఆరోగ్యం భాస్కరాధిచ్ఛేత్' అంటుంది శాస్త్రం. సూర్యుడు నమస్కార ప్రియుడు. ఆ కారణంగానే ఆరోగ్యం కోసం సూర్య నమస్కారాలను సూచిస్తుంది యోగ శాస్త్రం. సూర్య నమస్కారాలు మొత్తం 12 ఆసనాల సమాహారం. ఇందులో ప్రణామాసనంతో పాటు హస్త ఉత్థానాసనం, పాదహస్తాసనం, పర్వత, భుజంగాసనాల్లాంటివి ఉంటాయి. వీటన్నిటికీ ద్వాదశాదిత్యులకు సంబంధించిన మంత్రాలూ ఉంటాయి. అవి చదవడం, చదవకపోవడం అన్నది వ్యక్తిగత ఇష్టం. ఇక, ఉచ్ఛ్వాస నిశ్వాసలను సమన్వయం చేసుకుంటూ ఈ నమస్కారాలు చేయాలి. రక్తశుద్ధికి, రక్తప్రసరణ బాగా జరగడానికి, బరువు నియంత్రణలో ఉండటానికి, థైరాయిడ్, థైమస్‌లాంటి వివిధ గ్రంథులు సక్రమంగా పనిచేయడానికీ ఇవి బాగా ఉపకరిస్తాయి. వీటిలో ఒక్కొక్క ఆసనానికీ ఒక్కొక్క ప్రయోజనం ఉంటుంది. ఉదాహరణకు చేతులు పైకెత్తి వెనక్కి వంగి చేసే హస్త ఉత్థానాసనం వల్ల వెన్ను బలంగా అవుతుంది, నడుము నొప్పులు రావు. అలాగే నడుము వంచి అరచేతులతో పాదాలను పట్టుకునే పాదహస్తాసనం వల్ల గుండెకు రక్తం బాగా సరఫరా అవుతుంది. మైగ్రెయిన్, బీపీలాంటివి నియంత్రణలో ఉంటాయి. పెరిగే పిల్లలు వీటిని సాధన చేస్తే శరీరం దృఢంగా తయారవుతుంది.

### అక్షయ మూర్తి

జగత్తుకు మూలకర్తా, పోషకుడూ అయిన సూర్యనారాయణ మూర్తి అనుగ్రహం అక్షయం. అది మనకు పురాణేతిహాసాల్లో పలు సందర్భాల్లో ప్రస్ఫుటం అవుతుంది. మహాభారతంలో పాండవుల వనవాస ఘట్టంలో అలాంటి కరుణామృత ధార దర్శనమిస్తుంది. కుంతీ పుత్రులు, పరివారంతో కలిసి అడవులకేగినప్పుడు వాళ్ల వెంట రుషి ముని గణం కూడా బయల్దేరుతుంది. 'అయ్యో నేనే రాజ్యాన్ని వదిలి, కుటుంబంతో కలిసి కానలకు పోతున్నాను. మేమంటే ఏదో కందమూలాలు తిని జీవిస్తాం. మిమ్మల్ని నేనెలా పోషించగలను. అయినా ఈ రాజ్యానికి రాజు దుర్యోధనుడు మీరు ఆయనతో ఉండాలి కదా' అంటాడు ధర్మరాజు. 'మాకు పదవులతో పనేం ఉంది. ధర్మం వెంటే ఉంటాం, ధర్మం గెలవడం కోసం తపస్సు చేస్తాం' అని వాళ్లూ పాండవులతో పాటు కదిలారు. ఆ సందర్భంలోనే ధర్మరాజు సూర్యుణ్ని ఉపాసిస్తాడు. ఆయన అవసరాన్ని గ్రహించి, అద్భుతాలకే అద్భుతం అయిన 'అక్షయ పాత్ర'ను ప్రసాదిస్తాడు భానుడు. ఏ పదార్థం ఎంత కావాలన్నా ఇస్తూ, వేల మంది ఆకలి తీర్చే ఆ అమృతభాండం ఆయన అపార కరుణకు నిదర్శనం. అంతెందుకు, రోజుకు పన్నెండు బారువుల బంగారాన్నిచ్చే 'శమంతక మణి'ని సత్రాజిత్తుకు వరంగా ఇచ్చిందీ ఆదిత్యుడే. అందుకే ఆయన అక్షయమూర్తి. ప్రత్యక్షనారాయణుడిని ఉపాసిస్తే జయం, అక్షయ శుభం కలుగుతుందన్నది వేదవాక్కు.

### ఆదిత్యహృదయం పుణ్యం సర్వశత్రువినాశనమ్
### జయావహం జపేన్నిత్యమక్షయం పరమం శివమ్

అంటుంది ఆదిత్య హృదయంలోని మరో శ్లోకం. శాస్త్ర పరంగా జయం అంటే%ొా% ధర్మ, అర్థ, కామ, మోక్షాలన్నిటా సంపూర్ణత్వాన్ని పొందడం. అలాంటి విజయవంతమైన జీవితాన్ని ప్రసాదించమని ఆ ప్రత్యక్ష నారాయణుడిని ఈ పండుగ వాకిట వేడుకుందాం%ొా% సూర్య నారాయణా వేద పారాయణా అంటూ మనస్ఫూర్తిగా పాడుకుందాం!

### తేజోమయం ఆదిత్య హృదయం

శ్రీరామచంద్రుడు రావణాసురుడితో యుద్ధంలో ఉన్నాడు. ఈయన అవతార పురుషుడైతే ఆయన తపోసంపన్నుడు. అనేక వరాలు పొందినవాడు. అందుకే, యుద్ధ సమయంలో దెబ్బ తిన్నా మళ్లీ మళ్లీ బలం పుంజుకుని తిరిగి వస్తున్నాడు. దీంతో సాక్షాత్తూ రామభద్రుడికే ఓసారి విపరీతమైన అలసట ఆవరించిందట. ఆ సమయంలోనే రాముణ్ని సమీపిస్తాడు అగస్త్య మహర్షి. 'రామచంద్రా! నీకు అమిత బలప్రదాయిని అయిన ఓ దివ్య స్తోత్రాన్ని ఉపదేశిస్తాను దానివల్ల యుద్ధంలో నువ్వు ఇట్టే విజయం సాధించగలవు' అంటూ ఉత్సాహపరుస్తాడు. అలా అగస్త్యుడు రాముడికి ఉపదేశించిన మంత్రమే, సూర్యగీతగా ప్రసిద్ధి చెందిన'ఆదిత్య హృదయం'. ఇందులో సూర్యుడి వైభవం ఉంటుంది. ఆయన ఈ సృష్టికి చేస్తున్న మేలు ఉంటుంది. సూర్యుడి నామాల ప్రస్తావన కనిపిస్తుంది. భానుణ్ని కొలవడం వల్ల ఎంతటి మహత్తర ప్రయోజనాలు లభిస్తాయన్న వివరమూ ఉంటుంది. అందులో ఒక శ్లోకం ఇలా చెబుతుంది


**సర్వదేవాత్మకో హ్యేష తేజస్వీ రశ్మిభావనః**

**ఏష దేవాసురగణాఁల్లోకాన్ పాతి గభస్తిభిః**

సూర్యుడు సర్వదేవాత్మకుడు. ఆత్మ అనే పదానికి స్వరూపం, శరీరం అనే అర్థం కూడా ఉంది. అంటే సర్వదేవతలకూ స్వరూపం ఈయనే. అందరికీ ఆత్మ ఇతడు. తేజస్వి అనే పదానికి కాంతి అనే కాదు, బీజశక్తి అనే అర్థం కూడా ఉంది. అంతమంది దేవతల ఏకీకృత రూపమైన ఈ పరమాత్మ సర్వజగత్తునూ తనలో దాగి ఉన్న బీజాలతో వ్యాప్తి చేస్తున్నాడు. రశ్మిభావనః అంటే రశ్ములను కలిగించువాడు. రశ్మి%ొా% అంటే అన్నప్రదాత. రశ్ములు అంటే సర్వ జీవులనూ పోషించే సూర్య కిరణ శక్తులు. అవి పై నుంచి కిందకి వస్తూ ప్రతి జీవిలోకీ ప్రవేశిస్తాయి. సూర్య రశ్మలను ప్రకృతి అంతా పొందుతుంది. సూర్యుడి వెలుగు తగలగానే అప్పటివరకూ మొగ్గలుగా ఉన్నవి పువ్వులుగా విచ్చుకుంటాయి. పక్షులు గూళ్లు వదులుతాయి. పర్వతాలు, ఇతర జడ పదార్థాలు, చెట్లూ పుట్టలూ వాటి వాటి ధర్మానుసారం రశ్మల్ని తీసుకుంటాయి. మనిషి శరీరం ఒకలా స్వీకరిస్తుంది. అన్ని దిక్కులా వ్యాపించి ఉండే ఈ కిరణాల నుంచి వసువులు మొదలైన దేవతలు కూడా ఆహారాన్ని స్వీకరిస్తున్నారు. ఈ రశ్ములు ప్రతి జీవిలోకీ ప్రవేశిస్తాయి. దేవతల ఆహారమేమిటో వారికి, మన ఆహారం మనకు, జంతువుల ఆహారం జంతువులకు%ొా% ఆయనే ఇస్తున్నాడు. కాబట్టి ఆయన తేజస్వీ రశ్మిభావనః. ఆ సూర్యుడే తన చుట్టూ వ్యాపించి ఉన్న దేవ అసుర గణాలతో, ఆయన కిరణాల ద్వారా ఈ భూమిని పాలిస్తున్నాడు. ఇందులో సూర్యుడు పరమేశ్వరుడు ఎలా అయ్యాడో చెప్పారు. ఇక, ఈ స్తోత్రాన్ని పారాయణం చేయడం వల్ల శుభాలకే శుభం జరుగుతుంది. దీర్ఘాయుష్షు, సంపద, బ్రహ్మ వర్చస్సు.. కలుగుతాయి. ఇది శోక వినాశిని, శత్రు నాశిని అని చెబుతాడు అగస్త్య మహర్షి. ఆయన మాట ప్రకారం రాముడు దీన్ని విని పఠనం చేశాడు. ఒకే ఒక్క దెబ్బలో రావణున్ని పడగొట్టి అఖండ విజయాన్ని సాధించాడు. అంతటి శక్తిమంతమైనది కాబట్టే సూర్య ఉపాసనా సంప్రదాయంలో దీనికి విశిష్ట స్థానముంది.


# ఘనం.. పీవీ వనం

## నేచురల్ ఆస్పిరిన్!



నోరూరించే దానిమ్మ పండు అందరికీ తెలిసిందే. పూతకొచ్చిన కాలంలో దానిమ్మ పొద ఎంతో అందంగా ఉంటుంది. ఈ పండు ఎరుపు, పసుపు రంగులు మిళితమై ఆకర్షణీయంగా కనిపిస్తుంది. అనేక సంప్రదాయ ఆచారాల్లో, ఔషధాల్లో దానిమ్మ పండు వినియోగిస్తున్నారు. మత విశ్వాసాల్లో ఇది సంపదకు చిహ్నం. సీమంతం వేడుకలో గర్భిణిని ఆశీర్వదించే ముత్తైదువలు అయిదు రకాల పండ్లతో ఒడినింపుతారు. వాటిలో దానిమ్మ పండు మొదటిది. ప్రాచీన కాలంలో నేటి ఇరాన్, ఉత్తర భారత భూభాగాల్లో దానిమ్మ పండేది. ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు విస్తరించిందీ చెట్టు. సమశీతోష్ణ వాతావరణంలో, వర్షపాతం తక్కువగా ఉండే ప్రాంతాల్లోనూ ఎదుగుతుంది. ప్రపంచంలో అయిదు వందల పేర్లతో దానిమ్మ చెట్లున్నాయి. పొద ఎత్తు, పూలు, కాయ పరిమాణం, రంగు, రుచిని బట్టి ఒకే రకమైన దానిమ్మకు అనేక పేర్లున్నాయి. ఇందులో గింజలు గట్టిగా ఉండేవి, మెత్తగా ఉండేవి, అతి పుల్లగా ఉండేవి, కెంపు, తెలుపు, లేత ఆకుపచ్చలో ఉండే రకరకాల దానిమ్మలు ఉన్నాయి. ఇవి 11 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత కంటే తక్కువ ఉష్ణోగ్రతను తట్టుకుని పెరుగుతాయి. మన దేశంలో దోల్కా, కంధారి, స్పానిష్ రూబీ, గణేష్, ఆలంది దానిమ్మ పండ్లు పండుతున్నాయి. దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. శరీరంలోని కణాలను ధ్వంసం చేసే ఫ్రీరాడికల్స్ ప్రభావాన్ని ఇవి నివారిస్తాయి. దానిమ్మ రసానికి రక్తాన్ని పలుచన చేసే గుణం ఉంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. అందువల్ల రక్తనాళాల్లో సరఫరా వేగవంతమవుతుంది. గుండెపోటు ప్రమాదాన్ని నివారిస్తుంది. అందుకే దానిమ్మ ఫలాన్ని 'నేచురల్ ఆస్పిరిన్' అని పిలుస్తారు. రోజూ అర కప్పు దానిమ్మ రసం తాగితే గుండె జబ్బులు రావు. నొప్పులు తగ్గించడానికీ, దగ్గు, మూత్రాశయ వ్యాధులు, జీర్ణాశయ సమస్యలు, క్యాన్సర్ నివారణకు దానిమ్మ తోడ్పడుతుంది. ఆకలిని పుట్టిస్తుంది. పూలతో కూడా ఔషధాలను తయారు చేస్తారు. దానిమ్మ తొక్కను అద్దకం కుటీర పరిశ్రమల్లో రంగుల తయారీ కోసం ఉపయోగిస్తారు. దానిమ్మ కాయ, తొక్క నుంచి తీసిన ద్రావణం కీటక నాశినిగా ఉపయోగపడుతుంది.

# మన చుట్టూ పరిసరాల్లో పెరిగే ఈ మొక్క కనబడితే వెంటనే ఇంటికి తెచ్చుకోండి ఎందుకంటే



దవనం మొక్క గురించి అందరికీ తెలిసిందే. దీన్ని చాలా మంది తమ ఇంటి పెరట్లో పెంచుతారు. ఈ మొక్క ఆకులను పువ్వుల దండల్లో ఎక్కువగా ఉపయోగిస్తారు. దవనం ఆకులు అద్భుతమైన సువాసనను అందిస్తాయి. అందుకనే ఈ మొక్క ఆకులను పూల దండల్లో వాడుతుంటారు. అయితే దవనం మొక్క ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఈ ఆకులను ఆయుర్వేద, యునాని వైద్య విధానంలో పలు ఔషధాలను తయారు చేసేందుకు ఉపయోగిస్తారు. ఇక దవనం ఆకుల నుంచి ప్రత్యేకంగా నూనెను తయారు చేస్తారు. ఇది అద్భుతమైన సువాసనను అందిస్తుంది. ఈ నూనె వాడితో మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. దవనం నూనె వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

### ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి..

దవనం మొక్క అనేక ఔషధగుణాలను కలిగి ఉంటుంది. దీన్ని ఆధ్యాత్మిక పరంగా కూడా ఉపయోగిస్తారు. ఆయుర్వేదం, యునాని వైద్యంలోనూ దవనం మొక్కకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ మొక్క ఆకుల నుంచి తీసి నూనె అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. దవనం నూనెను సవాసన కోసం ఉపయోగిస్తారు. ఈ నూనెను వాసన పీలుస్తుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. దీంతో మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. రాత్రి పూట ఈ మొక్క ఆకుల వాసన లేదా నూనె వాసనను పీలిస్తే మైండ్ రిలాక్స్ అయి చక్కగా నిద్ర పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. నిద్ర సమస్యలను తగ్గించడంలో దవనం నూనె లేదా ఆకులు అద్భుతంగా పనిచేస్తాయి.

### చర్మ సమస్యలకు..

శరీరంపై వచ్చే దురదలు, దద్దుర్లను తగ్గించడంలోనూ దవనం నూనె అద్భుతంగా పనిచేస్తుంది. సమస్య చోట ఈ నూనెను రాస్తుంటే ఫలితం ఉంటుంది. దీంతో ఎలాంటి చర్మ సమస్యను అయినా సరే తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా శరీరంపై వచ్చే దద్దుర్లు, పుండ్లు తగ్గిపోతాయి. గాయాలు కూడా త్వరగా మానిపోతాయి. మహిళలు ప్రసవం అనంతరం తమ పొట్టపై వచ్చే స్ట్రెచ్ మార్క్‌లను తగ్గించుకునేందుకు కూడా దవనం నూనె పనిచేస్తుంది. దీన్ని పొట్ట భాగంపై రోజూ మర్దనా చేస్తుంటే ఎలాంటి స్ట్రెచ్ మార్క్స్ అయినా సరే తగ్గిపోతాయి. మహిళలు ఈ నూనెను తరచూ వాడుతుంటే నెలసరి సరిగ్గా వస్తుంది. హార్మోన్ల సమస్యలు ఉండవు. అలాగే తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కావాలంటే కూడా ఈ నూనెను పొట్టపై మర్దనా చేయవచ్చు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY

శనివారం 01 - 03 - 2025

# హెచ్ఎంపీవీ కలకలం ఈ ఆహార పదార్థాలతో చెక్ పెట్టండిలా




హెచ్ఎంపీవీ వైరస్ కలకలం సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే. ఇండియాలోనూ కేసులు నమోదు అవుతున్నాయి. బెంగళూరు, అహ్మదాబాద్‌లో హెచ్ఎంపీవీ కేసులు నమోదు కావడంతో.. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అలర్ట్ అవుతున్నాయి. అంతేకాకుండా హెచ్ఎంపీవీ వైరస్ నివారణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..? రోగ నిరోధక శక్తిని పెంపొందించుకునేందుకు ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోవాలనే దానిపై డాక్టర్లు పలు సలహాలు సూచనలు ఇస్తున్నారు. ఈ వైరస్‌ను ఎదుర్కోవాలంటే మన మెనూలో స్వల్ప మార్పులు చేసుకోవాలని సూచిస్తున్నారు. డైట్ ప్లాన్ తప్పనిసరిగా ఉండాలని చెబుతున్నారు. రోగ నిరోధక శక్తిని పెంపొందించే ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచిస్తున్నారు. దీంతో వైరల్ ఇన్‌ఫెక్షన్‌కు గురైన త్వరగా కోలుకోనే సామర్థ్యం ఉంటుందని చెబుతున్నారు.

**ఏయే ఆహార పదార్థాలు తీసుకోవాలంటే..?**

యాంటీ ఆక్సిడెంట్స్ ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలి. అంటే ఉసిరి, ఆరెంజ్, నిమ్మ, రెడ్ పెపర్ తీసుకోవాలి. ఉసిరిలో విటమిన్ సీ పుష్కలంగా ఉంటుంది. ఆరెంజ్, నిమ్మలో కూడా విటమిన్ సీతో పాటు ప్లావినాయిడ్స్, లిమోనాయిడ్స్ ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయి. రెడ్ పెప్పర్‌లో విటమిన్ సీ, విటమిన్ బీ6, యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా లభిస్తాయి. పసుపు, అల్లం, దాల్చిన చెక్క కూడా వైరల్ ఇన్‌ఫెక్షన్లకు మంచి మెడిసిన్‌గా పని చేస్తాయి. విటమిన్ డీ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉన్న ఆహార పదార్థాలను కూడా తీసుకోవాలి. చేపలు, మష్రూమ్స్(పుట్టగొడుగులు), పాల ఉత్పత్తులు కూడా మంచివి. రెండు రోజులకు ఒకసారి దానిమ్మ తింటే మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళ గ్రీన్ టీ సేవించొచ్చు.

# చలికాలమంటే భయం!



మా అబ్బాయి వయసు అయిదేండ్లు. చలికాలం మొదలైందంటే చాలు జలుబు, దగ్గుతో బాధపడుతుంటాడు. డాక్టర్ దగ్గరికి తీసుకెళ్తే నెబ్యులైజర్ వాడమన్నారు. వాడితే తగ్గిపోతుంది. ఇలా ఎండకాలం వచ్చేదాకా నెబ్యులైజర్ వాడాల్సి వస్తుంది. మిగతా కాలంలో బాగానే ఉంటాడు. ఈ సమస్యకు పరిష్కారం సూచించగలరు? మీ బిడ్డకు శ్వాసనాళాలు కుంచించుకుపోయే 'హైపర్ యాక్టివ్ ఎయిర్‌వే డిసీజ్' ఉండి ఉండొచ్చు. చల్లని వాతావరణం, దుమ్ము, కాలుష్యం, శ్వాస సంబంధమైన ఇన్ఫెక్షన్ల బారినపడినప్పుడు కొందరిలో శ్వాసనాళాలు కుంచించుకుపోతాయి. ఇలా జరిగినప్పుడు పిల్లల్లో పిల్లికూతల వంటి చప్పుడు వస్తుంది. ఇది పెద్దవాళ్లలో ఉండే ఆస్తమా లాగా ఉంటుంది. ఈ సమస్యకు నెబ్యులైజర్ ఉపశమనం కలిగిస్తుంది. బిడ్డకు పదేపదే ఇలా జరుగుతుంటే దీని నివారణ కోసం చికిత్స కూడా తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. ఇన్‌హేలర్ వాడాలి. మన సమాజంలో ఇన్‌హేలర్ వాడకం పట్ల అపోహలు, భయాలు ఉన్నాయి. ఇన్‌హేలర్ తక్కువ డోసులో సమస్య తీవ్రతను తగ్గిస్తుంది. మీ బాబుని శ్వాసకోశ నిపుణులకు చూపించండి. ప్రివెంటివ్ థెరపీ, ఇన్‌హేలర్ థెరపీ అవసరాన్ని బట్టి తీసుకోండి. ఏ కారణం వల్ల ఈ సమస్య వస్తుందో గుర్తించడం అన్నిటికన్నా ముఖ్యమైన విషయం. సమస్యకు కారణం తెలిస్తే పిల్లల్ని దానికి దూరంగా ఉంచితే అది పరిష్కారమైనట్టే. డైరీ పెట్టుకుని ఎప్పుడు ఇబ్బంది పడుతున్నాడు? ఎంత తీవ్రంగా ఉంది? మందు ఇస్తే, దాని ప్రభావాన్ని రాస్తూ పోవాలి. అలాగే ఎదుగుదల ఎలా ఉందో కూడా రాయాలి. పెరుగుతున్న వాతావరణ కాలుష్యం కూడా దీనికి కారణం కావొచ్చు. మీ బిడ్డ సమస్య ఆస్తమా అయి ఉండొచ్చు. మీ ఇంట్లో ఎవరికైనా ఎలర్జీ, ఆస్తమా వంటి లక్షణాలు ఉన్నదీ, లేనిదీ చెప్పలేదు. ఆస్తమా అంటే చాలామంది భయపడతారు. పద్ధతి ప్రకారం వైద్యం చేస్తే ఆస్తమాను తగ్గించవచ్చు. ఇప్పుడు మీరు రెండు ముఖ్యమైన పనులు చేయాలి. బిడ్డకు పోషకాహారం ఇవ్వడం ద్వారా ఈ అనారోగ్య సమస్యను తట్టుకునేలా సిద్ధం చేయడం మొదటిది. పిల్లల శ్వాసకోశ వైద్యులు సూచించిన మందులు, ఇన్‌హేలర్ వాడటం రెండోది. వీటివల్ల కొంత ఉపశమనం లభించవచ్చు.

### చలికాలంలో వెచ్చగా ఉండాలా

# అయితే రోజూ లవంగాలను తినండి



చలికాలం మరింత ముందుకు సాగింది. అనేక చోట్ల సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. దీంతో చలి నుంచి తమను తాము రక్షించుకునేందుకు చాలా మంది అనేక మార్గాలను అనుసరిస్తున్నారు. చలికాలంలో చలి నుంచి రక్షణగా ఉండేందుకు చాలా మంది ఉన్ని దుస్తులను ధరిస్తుంటారు. అలాగే తీసుకునే ఆహారంలోనూ అనేక మార్పులు చేస్తుంటారు. అయితే చలికాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచడంలో పలు ఆహారాలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. వాటిల్లో లవంగాలు కూడా ఒకటి. లవంగాలనుఈ సీజన్‌లో తీసుకోవడం వల్ల శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవచ్చు. అలాగే లవంగాలను తినడం వల్ల మనకు పలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి. కనుక ఈ సీజన్‌లో లవంగాలను తినాలని వైద్యులు సూచిస్తున్నారు.

**కాళ్లు, చేతులు కూడా..**

చలికాలంలో మనం శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే వస్త్రాలను ధరిస్తుంటాం. అయినప్పటికీ మన కాళు ్లు, చేతులు చల్లగా మారుతుంటాయి. న్యూట్రిషనిస్టులు చెబుతున్న ప్రకారం మన శరీరంలో రక్త సరఫరా లేనందువల్లే కాళ్లు, చేతులు చల్లగా ఉంటాయట. అందుకనే మిగిలిన శరీరం మొత్తం వెచ్చగా ఉన్నప్పటికీ కాళ్లు, చేతులు చల్లగా ఉంటాయి. అయితే లవంగాలను తినడం వల్ల కాళ్లు, చేతులను కూడా పూర్తిగా వెచ్చగా ఉంచుకోవచ్చు. ఇవి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. చలికాలంలో కచ్చితంగా లవంగాలను ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. లవంగాలను తినడం వల్ల శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో కాళ్లు, చేతులకు రక్తం సరిగ్గా సరఫరా అవుతుంది. ఫలితంగా ఆయా భాగాలు కూడా వేడిగా ఉంటాయి. లవంగాల్లో యూజినాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది రక్తనాళాలను వెడల్పుగా చేస్తుంది. దీంతో రక్త సరఫరా పెరుగుతుంది. ఫలితంగా చల్లగా ఉండే చేతులు, కాళ్లు కూడా వెచ్చగా మారుతాయి. ఇక లవంగాలను తినడం వల్ల పలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు.


**యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ..**

లవంగాల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చాలా శక్తివంతమైనవి. ఫ్రీ ర్యాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఈ సీజన్‌లో వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. లవంగాల్లో యాంటీ సెప్టిక్, యాంటీ వైరల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి గొంతు నొప్పి, దగ్గు నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. లవంగాలలో ఉండే యూజినాల్ అనే సమ్మేళనం జెర్మిసైడల్ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. నోట్లో ఉండే పుండ్లు కూడా తగ్గుతాయి. లవంగాల్లో ఉండే యూజినాల్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. విరేచనం సాఫీగా అయ్యేలా చేస్తుంది. దీంతో మలబద్ధకం తగ్గుతుంది.

**అధిక బరువు తగ్గుతారు..**

లవంగాలను తినడం వల్ల అధిక బరువును తగ్గించుకోవచ్చు. లవంగాలను తింటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. దీంతో కొవ్వు కరుగుతుంది. ఫలితంగా అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది. లవంగాలు మన చర్మానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో చర్మం మృదువుగా మారి మెరుస్తుంది. అదేవిధంగా జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. గ్యాస్, మలబద్ధకం, అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా లవంగాలతో మనం ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు.

# జడిపిస్తున్న మరో వైరస్



నాన్నా పులి కథ అందరికీ తెలుసు! కానీ ఇప్పుడు అందరం నాన్నా.. వైరస్ కథ చూస్తున్నాం! ప్రపంచంలో ఏదో మూల ఏదో ఒక వైరస్ వ్యాప్తి ఎక్కువ అవగానే మరో ప్రళయం రాబోతుందనే స్థాయిలో సోషల్ మీడియా ప్రచారం చేస్తున్నది. ముందుగా వైరస్ పుట్టుపూర్వోత్తరాల గురించి తెలుసుకుందాం. వైరస్‌లు కొన్ని వేల సంవత్సరాల క్రితమే ఆవిర్భవించాయి. ఇవన్నీ వ్యాధి కారకాలే. అవి మొక్కల్లో, జంతువుల్లో, మానవుల్లో వ్యాధులను కలిగిస్తుంటాయి. కొన్ని వైరస్‌లు బాక్టీరియాలపైనా దాడి చేస్తాయి. అతిథేయి లేకుండా వైరస్ ప్రత్యుత్పత్తి కొనసాగించలేదు. వైరస్‌ను నిర్జీవజీవిగా వర్ణిస్తారు. దానికి జీవుల లక్షణాలు, నిర్జీవుల లక్షణాలు రెండూ ఉంటాయి. అతిథేయి దేహంలో జీవిగా, బయట నిర్జీవిగా మనుగడ సాగిస్తుంది. మానవులలో వైరస్ వ్యాధులు నియోలిథిక్ కాలం నుంచీ ఉన్నాయి. 12 వేల ఏండ్ల క్రితమే వైరస్‌లు మానవుల్లో వ్యాధిని కలిగించాయి. మనిషి పరిణామ క్రమంలో సంఘజీవిగా మారినప్పటి నుంచీ వైరస్ వ్యాధులు వ్యాప్తి చెందడం మొదలయింది. స్మాల్‌పాక్స్. మీజిల్స్ అతిప్రాచీనమైన వైరస్ వ్యాధులు. మనుషుల్లో వ్యాధి కారక వైరస్‌లు.. మొదట జంతువుల్లో లేదా పక్షులలో వ్యాధిని కలిగించే వైరస్‌లు (జునోటిక్/ ఏవియన్ వైరస్). 15వ శతాబ్దంలో ఇన్‌ఫ్లుయెంజా, ఫ్లూ వ్యాధులు లక్షలాదిమంది మరణాలకు కారణమయ్యాయి. ఇవే వ్యాధులు 17వ శతాబ్దంలోనూ విస్తృతంగా వ్యాప్తి చెందా యి. 18వ శతాబ్దంలో స్మాల్‌పాక్స్ వైరస్ ప్రపంచవ్యాప్తంగా విలయానికి కారణమైంది. 19వ శతాబ్దంలో వాక్సిన్స్ కనుగొన్న తరువాత స్మాల్‌పాక్స్‌ను అరికట్టగలిగాం. పోలియో, మీజిల్స్, ముంప్స్, రుబెల్లా వంటి వాటి వ్యాప్తిని నివారించగలిగాం. కానీ, కొత్త వైరస్‌లు పుట్టుకొస్తూ మానవాళికి కొత్త సవాళ్లను విసురుతూనే ఉన్నాయి. మానవ అభివృద్ధి జరిగిన కొద్దీ జీవన విధానంలో మార్పులు వస్తూ ఉన్నాయి. జనాభా పెరుగుదల, వాతావరణ మార్పులు, విస్తృత రవాణా సదుపాయాల వంటివి కొత్త వైరస్‌ల ఆవిర్భావం, వ్యాప్తికి కారణం అవుతున్నాయి. మానవాళి ప్రధానంగా జునోటిక్ వైరస్‌లు, ఇన్‌ఫ్లుయెంజా వైరస్‌లు, అర్బోరి వైరస్‌ల (కీటకాల నుంచి సంక్రమిస్తుంది) వల్ల సమస్యలు ఎదుర్కొంటున్నది. 20, 21 శతాబ్దంలో ఈ వైరస్‌ల నుంచి అనేక ప్రమాదాలు ఎదుర్కొన్నాం. ఫ్లూను కలగజేసే ఇన్‌ఫ్లుయెంజాను ఉదాహరణగా తీసుకుంటే, 1899లో 2.5 లక్షల మరణాలు, 1918లో స్పానిష్ ఫ్లూగా రూపాంతరం చెంది 5 కోట్ల మరణాలు, 1950లో ఆసియన్ ఫ్లూగా 10 లక్షల మరణాలు, 2009లో స్వైన్ ఫ్లూ రూపంలో అనేక మరణాలకు కారణమైంది. అలాగే, ఎల్లో ఫీవర్ వైరస్ ప్రతి దశాబ్దంలోనూ విజృంభిస్తున్నది. 19వ శతాబ్దం మొదట్లో పుట్టుకొచ్చిన హెపటైటిస్ వైరస్ ఇప్పటికీ వ్యాధులను కలిగిస్తూనే ఉన్నది. ఇలా కొన్ని వేల సంవత్సరాలుగా వైరస్‌తో మానవుడు పోరు సలుపుతూనే ఉన్నాడు. ప్రపంచం ప్రస్తుతం జంతువుల నుంచి మానవులకు వ్యాప్తి చెందే శ్వాసకోశ వ్యాధికారక వైరస్‌ల నుంచి పెను ప్రమాదం ఎదుర్కొంటున్నది. అతి తీవ్ర శ్వాసకోశ వ్యాధులు (సివియర్ అక్యూట్ రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్) మానవులకు చాలా ప్రమాదకరంగా ఉంటున్నాయి. గతంలో వచ్చిన 'సార్స్','మెర్స్'తో పాటు 2019 లో వచ్చిన కొవిడ్-19 ప్రపంచాన్ని చిన్నాభిన్నం చేసింది. కోట్లాదిమంది మృతికి కారణమైంది. ఈ వైరస్ ప్రభావం నుంచి ప్రపంచం ఇప్పుడిపుడే కోలుకుంటున్నది. ప్రస్తుత కాలంలో ఏ కొత్త వైరస్ పేరు విన్నా మానవాళి ఆందోళనకు గురి అవుతున్నది. ఇప్పుడు చైనాలో మరో వైరస్ హ్యూమన్ మెటాన్యూమోనిక్ వైరస్ (హెచ్ఎంపీవీ) కేసులు పెరగ్గానే ప్రపంచంలో అలజడి మొదలయింది. కానీ ఇది చాలా పాత వైరస్. 2001 లోనే దీనిని డచ్ శాస్త్రవేత్తలు గుర్తించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ప్రపంచంలో అనేక దేశాలలో ఈ వైరస్ సోకినప్పటికీ మరణాలు ఎక్కువగా లేవు. ఎండమిక్ గానే ఉంది. ప్రస్తుతం కూడా అదే స్థాయిలో ఉంది. భారతదేశంలో కూడా వేర్వేరు ప్రాంతాల్లో హెచ్ఎంపీవీ వ్యాప్తిని 2008 నుంచి 2023 వరకు గమనించారు. అయితే, ఇక్కడ కూడా భారీ నష్టాన్ని ఏమీ కలిగించలేదు. ప్రధానంగా ఐదేండ్లలోపు పిల్లలు, వయోధికులు, ఇమ్యూనిటీ తక్కువగా ఉన్నవారిలో, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, శ్వాస సంబంధ వ్యాధులు ఉన్నవారిలో ఈ వైరస్ ప్రభావం ఎక్కువ. మిగిలిన వారిలో కేవలం జలుబు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ వైరస్ యొక్క వ్యాధి లక్షణాలు, చికిత్స, నివారణ గురించి జనబాహుళ్యంలో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది. ప్రపంచవ్యాప్తంగా కొత్త వైరస్‌లు పుట్టుకొస్తూనే ఉంటాయి. మ్యుటేషన్స్, జెనెటిక్ షిఫ్ట్, స్పీసిస్ జంప్ వల్ల ఇలా జరుగుతుంది. ప్రతీ కొత్త వైరస్ ప్రమాదభరితం కాదు. కాకపోతే, అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఆందోళన అసలే అవసరం లేదు. సోషల్ మీడియా పుకార్లతో 'నాన్నా! వైరస్' స్థితికి రావద్దు.

# దగాకోరు ప్రభుత్వం దిక్కుమాలిన పాలన



'ముందు దగా వెనుక దగా కుడి ఎడమల దగా దగా'.. మహాకవి శ్రీశ్రీ చెప్పిన మాటలు రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి అద్దం పడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో అధికారంలోకి రాగానే రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, రైతు కూలీలకు సాయం, కౌలు రైతులకు సాయం, ప్రతి పంటకు బోనస్ లాంటి ఎన్నో హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చింది. ఏడాది కాలంగా రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గంగా ఉన్నది. రూ. 2 లక్షల రుణమాఫీని డిసెంబర్ 9న మొదటి సంతకంతో ప్రారంభిస్తానని చెప్పి మాట తప్పి రేవంత్ సర్కారు మోసం చేసింది. రుణమాఫీపై నాన్చివేత వైఖరిని బీఆర్ఎస్ గట్టిగా ఎండగట్టడంతో దిగొచ్చిన ప్రభుత్వం ఆగస్ట్ 15 లోగా పూర్తి చేస్తామని రాష్ట్రంలోని అందరి దేవుళ్లపైనా ఒట్టు వేసి ప్రజల సెంటిమెంట్‌ను వాడుకొని పార్లమెంట్ ఎన్నికల్లో గట్టెక్కింది. హరీశ్‌రావు సవాలు తర్వాత రుణమాఫీకి సవాలక్ష కండిషన్లు పెట్టడంతోపాటు రూ. 31 వేల కోట్లకు కుదించి, బడ్జెట్‌లో రూ. 26 వేల కోట్లు ప్రతిపాదించి కేవలం రూ. 20.16 వేల కోట్లను 25.35 లక్షల రైతులకు మాత్రమే మాఫీచేసి రుణమాఫీ అయిపోయిందని కాంగ్రెస్ దబాయిస్తున్నది. ఇక, రెండో మోసం బోనస్. వరి, మొక్కజొన్న, కందులు, సోయాబీన్, పత్తి, మిర్చి, పసుపు, ఎర్రజొన్న, చెరకు, జొన్నలు వంటి 10 పంటలకు మద్దతు ధరకు అదనంగా బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చింది. ఆ హామీ బోగస్‌గా మారింది. తొలుత అన్ని వడ్లకు ఇస్తామని చెప్పి, ఇప్పుడు సన్నాలకేనని కోతలు పెట్టింది. వానకాలంలో 156 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అయితే, ప్రభుత్వం కొనుగోలు చేసింది 50 లక్షల టన్నులే. పండిన ధాన్యంలో 30 శాతం కొనుగోలు చేసి బోనస్ అమలు చేశామని గొప్పలు చెప్పుకున్నది. రైతు భరోసా రైతులకు తీరని వ్యథగా మారింది. ఎకరానికి రైతులకు, కౌలు రైతులకు ఏడాదికి రూ. 15 వేల చొప్పున పెట్టుబడి సాయంగా ఇస్తామని హామీ ఇచ్చి 2024 మొత్తం ఇవ్వకుండానే ఎగ్గొట్టింది. 2023లో యాసంగి అక్టోబర్‌లో అప్పటి కేటీఆర్ ప్రభుత్వం ఇచ్చేందుకు ప్రయత్నిస్తే ఎన్నికల కమిషన్‌కు కాంగ్రెస్ ఫిర్యాదు చేసి ఇవ్వకుండా అడ్డుకున్నది. ఏడాదిగా రెండు పంటలకు రైతుభరోసా ఇవ్వలేదు. ఇప్పుడేమో ఎకరానికి రూ. 12 వేలు మాత్రమే, అదికూడా సాగు యోగ్యత కలిగిన భూమికి మాత్రమే ఇస్తామని ప్రభుత్వం చెప్తున్నది. కేసీఆర్ తీసుకున్న అనేక నిర్ణయాల వల్ల రాష్ట్రంలో వానకాలంలో సాగునీటి లభ్యత పుష్కలంగా ఉండటంతో 136 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు సాగుచేశారు. అయితే, యాసంగిలో నీటి కొరతతో సాగు 60 లక్షల ఎకరాలకు మాత్రమే పరిమితమై పోయిం ది. మిగిలిన 76 లక్షల ఎకరాలు సాగు యోగ్యమైనా నీళ్ల కొరతతో సాగు కాలేదు. కాబట్టి ప్రభు త్వం 136 లక్షల ఎకరాలకు రైతు భరోసా ఇస్తుం దా? లేదంటే 60 లక్షల ఎకరాలకు మాత్రమే ఇచ్చి 76 లక్షలకు ఎగ్గొడుతుందా? అన్నది చూడాలి. 2024లో ఎకరానికి రూ.17,500 చొప్పున రైతులకు బాకీపడిన సొమ్మును ఎప్పుడు చెల్లిస్తారని ప్రశ్నించిన కేటీఆర్ నోరు మూయించడానికి, నిర్బంధించడానికి కుట్రలకు తెరలేపారు. వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ. 12 వేలు ఇస్తామని కాంగ్రెస్ మరో హామీనిచ్చినా ఇప్పటి వరకు భూమి లేని రైతు కూలీలు ఎంతమంది ఉన్నారో తెలుసుకొనే ప్రయత్నం కూడా చేయలేదు. ఇచ్చిన హామీని అమలు చేయాలన్న చిత్తశుద్ధి లేకపోవడమే ఈ పరిస్థితికి కారణం. ఆరు గ్యారెంటీల్లో ముఖ్యమైన అంశం పట్ల కూడా కనీసం ఆలోచన లేకపోవడం నిరుపేదలపై కాంగ్రెస్‌కు ఉన్న కపట ప్రేమకు నిదర్శనం. కూలీలకు రూ. 12 వేలు ఇస్తామని డిసెంబర్ 28న ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క హడావుడిగా ప్రకటించారు. దీంతో సీఎంకు కోపం వచ్చినట్టుగా ఉంది. అందుకే రైతు కూలీ పథకాన్ని జనవరి 26 తర్వాత అమలు చేయాలని నిర్ణయించారు. దీనికి ఎలాంటి విధివిధానాలు ప్రకటించకపోవడం అనుమానాలకు తావిస్తున్నది. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ ఏడాది దాటినా ఒక్క దానినీ సంపూర్ణంగా అమలు చేయలేదు. ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యమకారులకు ఇంటి స్థలం, మహిళలకు రూ. 2,500 భృతి, రూ. 4 వేల పెన్షన్ వంటి హామీలు మొదలే కాలేదు. కల్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం జాడే లేదు. 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, అమరవీరుల కుటుంబాలకు పెన్షన్, ఉద్యోగులకు పీఆర్సీ, డీఏ, రిటైర్ అయిన ఉద్యోగులకు ప్రయోజనాలు, అంగన్వాడీ, ఆశ, సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల జీతాల పెంపు, కామారెడ్డి, వరంగల్ డిక్లరేషన్ మొదలగునవి కనుచూపు మేరలో లేవు కూడా. కేసీఆర్ ప్రభుత్వం దరఖాస్తు, దస్కత్ లేకుండా సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా కృషి చేసింది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఉద్యమ సమయంలో గుర్తించిన కేసీఆర్ అధికారంలోకి రాగానే ప్రజల ఆకాంక్షలనే ప్రభుత్వ అజెండాగా మార్చి పదేండ్లు వికాసంపైనే దృష్టిసారించి రాష్ట్రాన్ని పరుగులు పెట్టించారు. అయితే, కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలోనే వికాసాన్ని విధ్వంసంగా మార్చింది. కేసీఆర్ ఆనవాళ్లను తుడిచేస్తామని చెప్తూ ప్రజలకు తీరని ద్రోహం చేస్తున్నది. చివరికి తెలంగాణ అస్తిత్వంపై చేసిన వికృత రాజకీయం వికటించి తెలంగాణ ప్రజల ఆగ్రహానికి గురైంది. తెలంగాణ తల్లి విగ్రహం మార్పు, బతుకమ్మ మాయం, కాకతీయ, చార్మినార్ చిహ్నాల మార్పు వంటి వాటిని బీఆర్ఎస్ వ్యతిరేకులు సైతం జీర్ణించుకోలేకపోయారు. ఇటీవల కేటీఆర్ చెప్పినట్టు ప్రతిరోజూ ప్రభుత్వ విధానాలపై పోరాటం చేయాల్సిన స్థితిని రేవంత్‌రెడ్డి స్వయంగా కల్పిస్తున్నారు. ప్రతిపక్ష పాత్రను సమర్థంగా పోషించి ప్రజల పక్షా నిలిచి రాజీలేని పోరాటాలు చేసి విజయం సాధించడం బీఆర్ఎస్ ముందున్న కర్తవ్యం. నిర్బంధాలు, అరెస్టులు, జైళ్లు, ఉద్యమాలు బీఆర్ఎస్‌కు కొత్త కాదు. 14 ఏండ్లు కేసీఆర్ నాయకత్వంలో పోరాడి సుదీర్ఘ లక్ష్యాన్ని ఛేదించి జాతీయ పార్టీల మనుగడకే ప్రమాద ఘంటికలు మోగించిన బీఆర్ఎస్ అన్ని అడ్డంకులను ఎదుర్కొని అజేయంగా విజయం వైపు అడుగులు వేస్తున్నది.

# షుగర్ ఉన్నవారు రాత్రిపూట ఎన్ని చపాతీలను తింటే మంచిది



ప్రస్తుత తరుణంలో చాలా మంది డయాబెటిస్ బారిన పడుతున్నారు. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ అనేక మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. ఒకప్పుడు కేవలం వయస్సు మీద పడిన వారికే షుగర్ వ్యాధి వచ్చేది. కానీ ఇప్పుడు యుక్త వయస్సులో ఉన్నవారు కూడా టైప్ 2 డయాబెటిస్ బారిన పడుతున్నారు. అయితే డయాబెటిస్ రాగానే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్య నిపుణులు చెబుతున్నారు. షుగర్ కంట్రోల్ లో ఉంటే దీర్ఘకాలం పాటు జీవించవచ్చని అంటున్నారు. అయితే డయాబెటిస్ కంట్రోల్ అవ్వాలంటే డాక్టర్లు ఇచ్చే మందులను తప్పనిసరిగా క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది. దీంతోపాటు రోజుకు తగినంత నిద్ర పోవాలి. నీళ్లను తాగాలి. అదేవిధంగా డైట్‌ను కూడా పాటించాల్సి ఉంటుంది. డయాబెటిస్ వచ్చిన వారు ఏ ఆహారాన్ని పడితే దాన్ని తినకూడదు.

**బరువు తగ్గాలి..**

షుగర్ వ్యాధి ఉన్నవారు తీసుకునే ఆహారం విషయంలో అనేక మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా బరువును తగ్గించుకోవాలి. దీంతో ఆటోమేటిగ్గా షుగర్ కూడా కంట్రోల్ అవుతుంది. అయితే బరువు తగ్గడంతోపాటు ఆ బరువు నియంత్రణలో ఉండేలా చూడాలి. దీంతో షుగర్ లెవల్స్ ఎప్పటికీ పెరగకుండా ఉంటాయి. దీనికి గాను ఎప్పటికీ డైట్‌ను పాటించాల్సి ఉంటుంది. ముఖ్యంగా బరువును పెంచే ఆహారాలను తినకూడదు. ఇవి షుగర్ లెవల్స్‌ను కూడా పెంచుతాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. షుగర్ ఉన్నవారు ఆహారం విషయంలో మాత్రం అనేక జాగ్రత్తలను పాటించాల్సిందే. లేదంటే షుగర్ కంట్రోల్ అవదు.

**పుల్కా మాదిరిగా చేసి తినాలి..**

ఇక డయాబెటిస్ ఉన్నవారు చపాతీలను తినాలని సూచిస్తుంటారు. ఎందుకంటే రైస్‌తో పోలిస్తే చపాతీల గ్లైసీమిక్ ఇండెక్స్ కాస్త తక్కువగా ఉంటుంది. పైగా గోధుమ పిండిలో ఫైబర్ ఉంటుంది కనుక చపాతీలను తింటే అంత త్వరగా షుగర్ లెవల్స్ పెరగవు. అందువల్లనే చాలా మంది రాత్రి పూట భోజనంలో అన్నంకు బదులుగా చపాతీలను తింటుంటారు. బరువు తగ్గాలనుకునే వారు కూడా తమ డైట్‌లో చపాతీలను చేర్చుకుంటారు. రాత్రి పూట రెండు చపాతీలను నూనె లేకుండా పుల్కా మాదిరిగా కాల్చుకుని తింటే ఎంతో మేలు జరుగుతుంది. అయితే రాత్రి పూట ఎన్ని చపాతీలను తినాలని చాలా మంది సందేహిస్తుంటారు. ఇందుకు నిపుణులు ఏమని సమాధానం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

**ఎన్ని చపాతీలు తినాలంటే..?**


చపాతీల్లో అనేక విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. వీటిల్లో ఫైబర్ ఉంటుంది కనుక వీటిని తింటే జీర్ణక్రియ కూడా మెరుగు పడుతుంది. అయితే రాత్రి పూట 30 నుంచి 50 గ్రాముల మేర పిండి పదార్థాలు లభిస్తే చాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంటే మీడియం సైజ్ ఉన్న చపాతీలు అయితే 2 లేదా 3 చాలు. పెద్దవి అయితే 2 చాలు అని వైద్యులు చెబుతున్నారు. ఇలా చపాతీలను తింటే ఆరోగ్యంగా ఉండవచ్చని, దీంతోపాటు షుగర్ లెవల్స్ కూడా తగ్గుతాయని అంటున్నారు. అయితే కొందరు అన్నం మానేస్తున్నామని చెప్పి చపాతీలను అధికంగా తింటారు. ఇలా చేసినా కూడా అనర్థమేనట. దీని వల్ల షుగర్ లెవల్స్ పెరుగుతాయని అంటున్నారు. కనుక రాత్రి పూట పరిమిత మోతాదులో చపాతీలను తింటేనే వీటి ద్వారా ప్రయోజనాలను పొందవచ్చని వారు అంటున్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శనివారం 01 - 03 - 2025

# కాలం ముందుకే వెనక్కీ


ఇన్ఫోగ్రాఫిక్





మానవాళి దైనందిన జీవితం అంతా సూర్య గమనం మీదే ఆధారపడి ఉంది. తూర్పు కనుమల్లో సూర్యుడు ఉదయించింది మొదలు పడమటి కోనలోకి జారుకునే వరకు మానవాళి జాగృతమై ఉంటుంది. అయితే సూర్యోదయం, అస్తమయం, రాత్రి, పగటి వేళలు ఒక్కోదేశంలో ఒక్కోరకంగా ఉంటాయి. ప్రాంతాలను బట్టి వీటిల్లో హెచ్చుతగ్గులు ఉంటాయి. సూర్యుడి శక్తిని సంపూర్ణంగా వినియోగించుకోవాలనే లక్ష్యంతో కొన్ని దేశాల్లో గడియారంలో కాలాన్ని ముందుకీ, వెనక్కీ మార్చేస్తుంటాయి. దాన్నే 'డే లైట్ సేవింగ్ టైమ్' అని పిలుస్తుంటారు. అమెరికాతోపాటు ప్రపంచవ్యాప్తంగా సుమారు 72 దేశాలు ఈ 'డే లైట్ సేవింగ్ టైమ్' విధానాన్ని అనుసరిస్తున్నాయి. ప్రతి సంవత్సరం వేసవిలో ఈ దేశాల వాళ్లు గంట ముందుంటారు. మళ్లీ శీతకాలం ప్రారంభంలో మళ్లీ యథాప్రకారం కాలాన్ని సెట్ చేసుకుంటారు. అమెరికాలో మార్చి నెల రెండో ఆదివారం అర్ధరాత్రి 1.59.59 గంటల తర్వాత రెండు గంటలు కాకుండా గడియారంలో సమయాన్ని 3 గంటలుగా మారుస్తారు. అలా ఒక గంట సమయాన్ని ముందుకు జరుపుతారు. మళ్లీ నవంబర్ మాసం మొదటి ఆదివారం 1.59.59 గంటల తర్వాత సమయాన్ని మళ్లీ ఒంటిగంటకు సెట్ చేస్తారు. డే లైట్ సేవింగ్ టైమ్ విధానాన్ని అనుసరిస్తున్న దేశాలన్నీ కాస్త అటూఇటూగా ఇదే నెలల్లో సమయాన్ని ముందుకీ, వెనక్కీ జరుపుతుంటాయి. గడియారాల్లో మాన్యువల్‌గా సమయాన్ని మారుస్తారు. కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్స్ లాంటి పరికరాల్లో టైమ్ ఆటోమేటిక్‌గా మారిపోతుంది. ప్రజలు పగటి సమయాన్ని, సూర్యకాంతిని విస్తృతంగా ఉపయోగించుకోవాలని ఆయాదేశాలు ఈ విధానాన్ని పాటిస్తున్నాయి. సాధారణంగా ఉద్యోగులు, కార్మికులు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తారు. వేసవిలో సమయాన్ని గంట ముందుకు జరపడం వల్ల ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల మధ్య పని చేసి తొందరగా ఇంటికి వెళ్తారు (గడియారం పరంగా ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు). సాయంత్రం ఇంకా వెలుగు ఉంటుంది కాబట్టి కుటుంబంతో బయటికి విహారానికి వెళ్తారు. తద్వారా ఇండ్లలో విద్యుత్ వినియోగం తగ్గుతుంది. అలాగే సాయంత్రం వేళ విహారానికి వెళ్లే కుటుంబాల వల్ల మార్కెట్‌లో కొనుగోళ్లు పెరుగుతాయి. అలా ఆర్థిక వ్యవస్థ కూడా మెరుగవుతుంది. ఈ ఉద్దేశంతోనే పలు దేశాలు ఈ విధానాన్ని అమలు చేస్తున్నాయి. 1895 సంవత్సరంలో జార్జ్ హడ్సన్ అనే శాస్త్రవేత్త ఈ విధానాన్ని ప్రతిపాదించాడు. వేటకు వెళ్లడం ఆయన అభిరుచి. ల్యాబ్‌లో పనిముగిసే సమయానికి చీకటి పడుతుండటం ఆయనకు విసుగు తెప్పించింది. దీంతో గడియారంలో సమయాన్ని ఓ గంట ముందుకు జరిపితే.. సాయంత్రం పెందరాలే పని ముగించుకొని వెలుతురు ఉన్నప్పుడే వేటకు వెళ్లొచ్చని భావించాడట. అలా 'డే లైట్ సేవింగ్ టైమ్'కు శ్రీకారం చుట్టాడు. 1784 ప్రాంతంలో అమెరికాకు చెందిన శాస్త్రవేత్త, రాజకీయ నాయకుడు 'డే లైట్ సేవింగ్ టైమ్'ను ప్రతిపాదించాడని కొందరు చెబుతారు. 'డే లైట్ సేవింగ్ టైమ్' విధానాన్ని తొలిగా అమలుపరిచిన దేశం జర్మనీ అని చెబుతారు. 1916లో మొదటిసారి ఈ సమయ మార్పులను అమలుచేసింది. తర్వాత ఆస్ట్రియా, అమెరికా, యూరప్ దేశాలు కూడా ఈ పాలసీని పాటించడం మొదలుపెట్టాయి. ఇప్పటికీ మార్చి, నవంబర్ నెలల్లో టైమ్ అడ్జస్ట్‌మెంట్ చేస్తున్నాయి. ఇండియా సహా ఆసియా, ఆఫ్రికా దేశాలేవీ దీన్ని పాటించడం లేదు. అమెరికాలోని ఆరిజోనా, హవాయి రాష్ట్రాలు కూడా ఈ 'డే లైట్ సేవింగ్ టైమ్'ను పాటించడం లేదు.

# ఆక్స్‌ఫర్డ్ హెచ్చరిక బ్రెయిన్ రాట్



అలా ఫోన్ చూస్తూ కూర్చుంటే మెదడు పుచ్చిపోతుంది అనే తిట్లు ప్రతి ఇంట్లో వినిపిస్తూనే ఉంటాయి. ఫోన్ ఎక్కువ సేపు చూస్తున్నావంటూ పెద్దలు.. పిల్లల్ని తిట్టినప్పుడల్లా 'హోంవర్క్ కోసం' అని వాళ్లు సర్దిచెప్పే ప్రయత్నం చేయడం కామన్. 'నువ్వు కూడా ఫోన్ చూస్తున్నావ'ని పిల్లలు పెద్దల్ని నిలదీసినప్పుడు 'అది ఆఫీసు పని మీద అని మభ్యపుచ్చడమూ' చూస్తున్నాం! ఒక్క మాట మాత్రం వాస్తవం. లోకం అంతా ఇప్పుడు ఫోన్ అనే వ్యసనంతోనే జీవిస్తున్నది. డేటా చవకగా మారిపోవడంతో ఆ వ్యసనం నానాటికీ విస్తరిస్తున్నది. ఇంతకీ ఈ తెలిసిన విషయాన్నే మళ్లీ గుర్తుచేసుకోవడానికి ఓ కారణం ఉంది. ఆంగ్ల నిఘంటువుల్లో తలమానికం అయినా ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ సోషల్ మీడియా వల్ల కలిగే అనర్థాన్ని సూచించే 'బ్రెయిన్ రాట్' అనే పదాన్ని 'వర్డ్ ఆఫ్ ది ఇయర్'గా ప్రకటించింది.

### ఏమిటీ వర్డ్ ఆఫ్ ది ఇయర్?

నిఘంటు నిర్మాణంలోనో, భాష చుట్టూ అల్లుకునో పనిచేసే చాలా సంస్థలు ఏటా ఒక ముఖ్యమైన పదాన్ని 'వర్డ్ ఆఫ్ ది ఇయర్'గా ప్రకటిస్తుంటాయి. దాదాపు 50 ఏళ్ల క్రితం మొదలైన ఆనవాయితీ ఇది. కేంబ్రిడ్జ్, కొలిన్స్, వెబ్‌స్టర్‌లతోపాటుగా ఆక్స్‌ఫర్డ్ కూడా ఏటా ఈ ప్రక్రియ చేపడుతుంది. గత ఏడాదిలో ఆ పదాన్ని ఉపయోగించిన తీరు, భావప్రకటన సంస్కృతులను అది ప్రతిబింబించిన విధానం ఆధారంగా ఈ పదాన్ని నిర్ణయిస్తారు. ఆక్స్‌ఫర్డ్ కోసం నిష్ణాతులైన సంపాదకులు, భాషా నిపుణులు ఉన్నప్పటికీ వేల మంది పాఠకుల నుంచి వచ్చిన ఓటింగ్ ఆధారంగానే ఈ పదాన్ని నిర్ణయిస్తారు. డెమ్యూర్, డైనమిక్ ప్రైసింగ్, స్లాప్, లోర్ లాంటి ఎన్నో పదాలను దాటుకుని 'వర్డ్ ఆఫ్ ది ఇయర్ కిరీటాన్ని' అందుకుంది బ్రెయిన్ రాట్. 2000 సంవత్సరం తర్వాత పెరుగుతున్న ఇంటర్నెట్ వాడకానికి దీన్ని అన్వయించడం మొదలుపెట్టారు. 2023తో పోలిస్తే గత ఏడాది ఈ పదం వాడకం 230 శాతం పెరగడం గమనించారు. దీన్ని కేవలం ఓ నిందగానే కాకుండా, సోషల్ మీడియా వల్ల కలిగే అనర్థాలను సూచించడానికి కూడా వాడటం మొదలుపెట్టారు. అందుకే ఈ పదం వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచింది.


### కొత్తదేమీ కాదు!

బ్రెయిన్ రాట్ అనే పదాన్ని ఈమధ్య కాలంలో విస్తృతంగా వాడుతున్నారు కానీ, దీనికి 170 ఏండ్ల చరిత్ర ఉంది. ప్రముఖ రచయిత, తత్వవేత్త హెన్రీ డేవిడ్ థోరో తన వాల్డెన్ పుస్తకంలో ఈ పదాన్ని ఉపయోగించారు. ఆలోచనా స్థాయి రోజురోజుకీ దిగజారడానికి సూచనగా ఈ పదాన్ని వాడారు. అయితే 2000 సంవత్సరం తర్వాత పెరుగుతున్న ఇంటర్నెట్ వాడకానికి దీన్ని అన్వయించడం మొదలుపెట్టారు. 2023తో పోలిస్తే గత ఏడాది ఈ పదం వాడకం 230 శాతం పెరగడం గమనించారు. దీన్ని కేవలం ఓ నిందగానే కాకుండా, సోషల్ మీడియా వల్ల కలిగే అనర్థాలను సూచించడానికి కూడా వాడటం మొదలుపెట్టారు. అందుకే ఈ పదం వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచింది.

### దీని భావమేమి?

ఏమీ తోచడం లేదనో, చేతిలో ఫోన్ ఉందనో, అలవాటు మానుకోలేకనో సోషల్ మీడియాను అలా గంటల తరబడి చూస్తూ ఉండిపోవడం నేటి తరం రివాజుగా మారింది! ఎలాంటి ఆలోచనలూ, అనుభూతులూ లేకుండానే ఫోన్ మీద వేలును ఆడిస్తూ స్తబ్ధుగా ఉండిపోవడం పిల్లల నుంచి పెద్దల వరకూ అలవాటైంది. ఎంత పనిలో ఉన్నా.. ఒక్కసారి రీల్స్‌లోకి తలదూరిస్తే.. అరగంట స్వాహా! నిద్ర ముంచుకొచ్చే వేళ ఒక్క షార్ట్ కంటపడిందా.. ఇక అంతే సంగతులు. స్మార్ట్ స్క్రీన్ మీద వేలు తైతక్కలాడటమూ, షార్ట్స్ పరంపర కొనసాగటమూ పరిపాటుగా మారింది. దీని వల్ల పనికిరాని కంటెంట్ కూడా మెదడులోకి చేరిపోతున్నది. ప్రతికూల విషయాలూ మనసును కబళించేస్తున్నాయి. అది వ్యక్తుల ఆరోగ్యం మీద, సమాజం పోకడ మీద ఎలాంటి ప్రభావం చూపిస్తుందన్న భయాన్ని ప్రకటించేదే ఈ బ్రెయిన్ రాట్. ఆక్స్‌ఫర్డ్ ప్రకటించే వర్డ్ ఆఫ్ ది ఇయర్‌కి ఓ ప్రత్యేకత ఉంది. అది కేవలం ప్రచారంలో ఉన్న పదం మాత్రమే కాదు. సమాజంలో వస్తున్న మార్పులకు కూడా చిహ్నంగా నిలుస్తుంది. అందుకే ట్కక్లైమెట్ ఎమర్జెన్సీ, గోబ్లిన్ మోడ్, రిజ్ ఇలా ఏటా ప్రకటించే ఆక్స్‌ఫర్డ్ పదాలను లోకం జాగ్రత్తగా గమనిస్తుంది. ఆ విషయంలో కాస్త అవగాహన మొదలవుతుంది. అలా బ్రెయిన్ రాట్ కూడా డిజిటల్ వ్యసనం గురించి అందరినీ హెచ్చరిస్తుందని భావిద్దాం. బ్రెయిన్ రాట్ నుంచి బయటపడి శారీరకంగా, మానసికంగా రాటుదేలాలని ఆశిద్దాం!!

# కాంగ్రెస్ పతనావస్థకు బీజం



ఇందిరాగాంధీ తర్వాత కాంగ్రెస్‌కు 'బ్రహ్మాస్త్రం'గా ఆ పార్టీ నేతలు, మీడియా అభివర్ణించిన ఎంపీ ప్రియాంకాగాంధీ వాద్రా పార్లమెంట్‌లో శుక్రవారం చేసిన తొలి ప్రసంగం తుస్సుమంది. వయనాడ్ ఉప ఎన్నికలో గెలిచాక ఆమెపై కాంగ్రెస్ నేతలు భారీగా అంచనాలు పెట్టుకున్నారు. కానీ, ఆమె ప్రసంగంలో కొత్తదనం గాని, దూకుడు గాని ఎక్కడా కనిపించలేదు. కాంగ్రెస్ సభ్యుల హర్షధ్వానాలు మినహా పెద్దగా చెప్పుకోవడానికి గట్టి పాయింట్ ఏదీ కనిపించలేదు. రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన చర్చను ప్రతిపక్షాల తరఫున తొలిసారి ఎంపీగా గెలిచిన ప్రియాంకతో ప్రారంభించడమే కాంగ్రెస్ వైఖరి మారదని చెప్పేందుకు నిదర్శనం. అదే రోజు ఉదయం టాలీవుడ్ హీరో అల్లు అర్జున్‌ను రాష్ట్ర పోలీసులు అరెస్టు చేయడంతో ప్రియాంక ప్రసంగం మరుగున పడిపోయింది. సహజంగానే 'పుష్ప' నిర్బంధం, కోర్టు, ఆస్పత్రికి తరలింపు దృశ్యాలు ప్రేక్షకులను ఎక్కువగా ఆకట్టుకున్నాయి. 2004లో తొలిసారి లోక్‌సభకు ఎన్నికైన రాహుల్.. టైమ్స్ ఆఫ్ ఇండియా ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'ప్రధాని కుర్చీ ఎక్కడం పెద్ద విషయం కాదు' అని అహంభావంతో సమాధానమిచ్చారు. తమ కుటుంబంలోని ముగ్గురు సభ్యులు ప్రధాని పీఠం ఎక్కి ఉండవచ్చు. అంతమాత్రాన తొలిసారి ఎంపీగా ఎన్నికైన వ్యక్తి అలా మాట్లాడటం దిగ్భ్రాంతికరం. నెహ్రూ-గాంధీ కుటుంబం మాత్రమే త్యాగాలు చేసినట్టు, దేశ ప్రజలకు వారే శిరోధార్యం అన్నట్టుగా వారు మాట్లాడటం సబబు కాదు. అయినా బయటివారు ప్రశంసించాలే గాని, ఆ కుటుంబ సభ్యులే స్వోత్కర్షతో మాట్లాడితే వారు నడిపే రాజకీయపక్షానికే నష్టం. తన తొలి ప్రసంగంలో నెహ్రూ, ఇందిర దేశానికి ఎంత మేలు చేశారనే విషయానికే ప్రియాంక ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. దేశంలో అనేక కీలక సంస్థలకు నెహ్రూ పునాదులు వేశారని చెప్పారు. అయితే, ఈ సంస్థలన్నీ స్వాతంత్ర్యం వచ్చాక జాతి లేదా దేశ నిర్మాణంలో భాగంగా అన్ని ప్రభుత్వ వ్యవస్థల సమష్టి కృషితో రూపుదిద్దుకున్నాయి. నెహ్రూ వంటి గొప్ప నేత స్మృతికి దీని వల్ల నష్టమే తప్ప మేలు జరగదు. ఇంకా చెప్పాలంటే ఈ ప్రచారమే దివంగత నేతలపై వ్యతిరేకతను పెంచుతున్నది. దాదాపు 17 ఏండ్లు ప్రధానిగా కొనసాగిన నెహ్రూ వంటి బడా నేతల విషయంలో భిన్నాభిప్రాయాలు ఉండటం సహజం. అందరూ తమ ముత్తాత ఘనతను తన మాదిరిగా గుర్తించాలని, కీర్తించాలని ప్రియాంక కోరితే అది జరగదు. సోనియా అయినా తన జీవితానుభవం నుంచి ఈ విషయం గురించి కూతురికి చెప్పాలి. 2004లో యూపీఏ సర్కారు అధికారం చేపట్టినప్పుడు ప్రియాంక మెట్టిన కుటుంబం తమ ఇంటిపేరు 'వధేరా'ను 'వాద్రా' గా మార్చుకుంది. అప్పట్లో ఒక ప్రభుత్వ కార్యక్రమానికి ప్రియాంక కుటుంబానికి పంపిన అధికార ఆహ్వాన పత్రికలో ఆమె పేరును ప్రియాంకాగాంధీ వధేరా అని రాశారు. అం దుకు ఒక అధికారిని బాధ్యుడిని చేస్తూ అతనికి కేంద్రం నోటీసు జారీచేసింది. ఈ వార్త మీడియాలో హల్‌చల్ చేయడంతో వెంటనే దాన్ని వాపసు తీసుకున్నది. ఈ ఘటన ప్రియాంక దూకుడు వ్యవహారశైలికి తార్కా ణం. ఈ 20 ఏండ్లలో ప్రియాంక, రాహుల్ ఇంకా నేల మీద నడవకుండా అదే ధోరణిలో వ్యవహరించడం ఆ కుటుంబ దీనావస్థను గాక వారు సారథ్యం వహించే కాంగ్రెస్ పతనావస్థకు అద్దం పడుతున్నది. గతవారం లోక్‌సభలో అరగంట పాటు సాగిన ప్రియాంక ప్రసంగం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపలేకపోయింది. ఆమె నాయనమ్మ ఇందిర ప్రధాని పదవి చేపట్టిన మొదట్లో మాట్లాడేందుకు ఇబ్బంది పడ్డారు. అందుకే సోషలిస్టు దిగ్గజం రామ్ మనోహర్ లోహియా ఆమెను తరచూ 'గూంగీ గుడియా' (మూగబొమ్మ) అని అభివర్ణించేవారు. కాలక్రమంలో ఇందిర గంభీరంగా, పద్ధతిగా మాట్లాడటం అలవర్చుకున్నారు. మాజీ ప్రధానులు చంద్రశేఖర్, పీవీ నరసింహారావు, వాజపేయి వంటి గొప్ప వక్త కాకున్నా పార్లమెంటులో ఇందిర బాగానే నెట్టుకురాగలిగారు. ప్రియాంక తన వాగ్ధాటితో జాతిని ఉర్రూతలూగిస్తారని ఎవరూ ఆశించలేదు. కానీ, మరీ పాత రికార్డు వేసినట్టు మాట్లాడతారని కాంగ్రెస్ నేతలే ఊహించలేదు. సోమవారం నాడు ప్రియాంక పార్లమెంటుకు వెళ్లినప్పుడు ఆమె భుజంపై నుంచి వేలాడుతూ ఉన్న అందమైన సంచిపై ఆంగ్లంలో 'పాలస్తీనా' అని రాసి ఉన్న అక్షరాలు కనిపించాయి. పెద్దగా శ్రమ లేకుండా పేరు సంపాదించాలనే ఆమె ధోరణిని అవి సూచిస్తున్నాయి. కష్టపడకుండా రాజకీయాల్లో ఎదగడం కష్టమనే వాస్తవాన్ని ప్రియాంకకు కాంగ్రెస్ సీనియర్లు చెప్తే మంచిది. లోక్‌సభలో తొలి ప్రసంగంతోనే ఆమె రాజకీయ సత్తా ఏంటో అంచనా వేయడం న్యాయం కాదు. కానీ, 1998లో రాయ్‌బరేలీ స్థానంలో ప్రచారంతో ప్రియాంక రాజకీయ జీవితం ప్రారంభమైందనేది వాస్తవం. ఇప్పటికే ఆమె ఐదు దశాబ్దాల జీవన ప్రయాణాన్ని దాటారు. ఈ విషయాన్ని గుర్తిస్తే కాంగ్రెస్‌కే కాదు, భారత ప్రజాస్వామ్య వ్యవస్థకూ మేలు జరుగుతుంది.

# జమిలి ఎన్నికలు

సార్వత్రిక ఎన్నికల్లో సంపూర్ణ మెజారిటీ రాకపోవడంతో బీజేపీ ఈసారి 'ఒకే దేశం ఒకే ఎన్నిక' వంటి క్లిష్టమైన కార్యాలను తలకెత్తుకోదని అనుకున్నారు. సంకీర్ణ సర్కారు ఏర్పాటు చేయాల్సిరావడమే అందుకు కారణం. అయితే, ఈ అంచనాలను పటాపంచలు చేస్తూ ప్రధాని మోదీ గత ఆగస్టు 15 నాటి ప్రసంగంలో ఏకకాల ఎన్నికల గురించి ప్రస్తావించారు. అంతులేని ఎన్నికల చక్రభ్రమణంలో నుంచి దేశాన్ని బయటపడేయాల్సి ఉందని నొక్కిచెప్పారు. అన్నట్టే బిల్లులను సిద్ధం చేసి ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ప్రవేశపెట్టడం, సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) పరిశీలనకు పంపడం చకచక జరిగిపోయాయి. అయితే, నాలుగు చట్ట సవరణలు, 18 రాజ్యాంగ సవరణలు చేస్తే గానీ జమిలి ఎన్నికలు సాధ్యం కావనే విషయం గమనార్హం. మాజీ రాష్ట్రపతి కోవింద్ అధ్యక్షతన ఏర్పాటైన కమిటీ, గత మార్చిలో సమర్పించిన నివేదికలో 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' భావనను బలంగా సమర్థించింది. ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల పాలనాపరమైన సుస్థిరత, విధానపరమైన స్పష్టత ఏర్పడి దేశానికి మేలు కలుగుతుందని ఆ కమిటీ అభిప్రాయపడింది. ఈ ప్రక్రియ ఓటర్లకు సౌకర్యంగా ఉంటుందని, అనవసరమైన హైరానా తప్పుతుందని, అధిక ఓటింగ్ నమోదుకు అవకాశం ఉంటుందని, దేశంపై ఎన్నికల నిర్వహణ వ్యయభారం కూడా తగ్గుతుందని ఆ కమిటీ సూచించింది. పార్లమెంటుకు, అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరపాలని, అదేవిధంగా 100 రోజులలోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని సిఫారసు చేసింది. సూత్రప్రాయంగా అనేక పార్టీలు ఈ మార్పులకు అనుకూలమే అయినప్పటికీ అవి జరిగే తీరుతెన్నులపైనే అనేక అనుమానాలున్నాయి. వాటి నివృత్తికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలి. బిల్లులు ఓటింగ్‌కు వచ్చేది బడ్జెట్ సమావేశాల్లోనే కనుక దేశంలోని అన్ని వర్గాల అభిప్రాయాలను రాబట్టాలి. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల అనుసంధానం ఎప్పుడు, ఎలా జరుగుతుందనే విషయంలో స్పష్టత రావాలి. అందుకు దేశవ్యాప్తంగా లోతైన చర్చ జరగాలి. నిజానికి ఏక కాల ఎన్నికల విషయమై దేశంలో ఏకాభిప్రాయం లే దు. దీన్ని సమర్థించేవారు ఉన్నట్టుగానే వ్యతిరేకించేవారు కూడా బహుళ సంఖ్యలో ఉన్నారు. ఎన్నికల వ్యయం తగ్గడం మొదలుకొని ప్రభుత్వ పరిపాలనా సౌలభ్యం దాకా పలు కారణాలను దీని సమర్థకులు చూపిస్తుంటారు. ప్రాంతీయ





అస్తిత్వాలు, ఆకాంక్షలు వెనుకతట్టు పడతాయని, సమాఖ్యవాదానికి ముప్పు ఏర్పడుతుందని, లోక్‌సభతో పాటు అసెంబ్లీలకూ ఎన్నికలు జరిపితే జాతీయవాద ఎజెండా ముందుకువచ్చి రాష్ట్రాల ప్రాధాన్యాలు నిర్ణయాత్మకం కాకుండా పోతాయనేవి వ్యతిరేకుల ప్రధాన అభ్యంతరాలు. ఈ నేపథ్యంలో జమిలి వంటి సుదూర పర్యవసానాలు కలిగిన మార్పుల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆచితూచి అడుగువేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.


**ముందు ఈసీకి ఎన్నికలు పెట్టండి**

'ఒకే దేశం- ఒకే ఎన్నిక' సంగతి తర్వాత గానీ, ముందు ఎలక్షన్ కమిషన్‌కు ఎన్నికలు నిర్వహించండి. రాష్ట్రపతిని ఎన్నికల ద్వారా నియమిస్తున్నప్పుడు ఎన్నికల కమిషనర్లను ఎందుకు ఎన్నుకోకూడదు?

# ఈ ఎలుకలు డ్యామ్ కట్టేస్తాయి!














ఇదిగో ఇక్కడ కనిపిస్తుందే ఆ డ్యామ్ కట్టేసరికి తలప్రాణం తోకకి వచ్చిందనుకో అన్నది తోకను నిమురుకుంటూ ఓ పెద్ద ఎలుక. ముఖ్యంగా పిల్లర్ల కోసం ఆ పెద్ద దుంగలు నరికే సరికి.. సారీ కొరికే సరికి దుంప తెగిందనుకో అంది మరో మధ్య వయసు నారింజ పండ్ల ఎలుక. ఏదేమైనా అందరం కట్టగట్టుకొని ఆనకట్ట కట్టడం భలే ఆనందం అబ్బా ఇంక మన ఇండ్లకు ఏ కాలమైనా సమస్యే లేదు అంది ఓ చిట్టి ఎలుక. ఇదేం కార్టూన్ సినిమా కథ కాదండీ. నిజంగానే ఈ ఎలుకలు సమష్టిగా పనిచేసి నదుల దగ్గర డ్యామ్‌లు కడతాయి. జీవావరణ ఇంజినీర్లుగా వీటికి పేరుంది. ఇంతకీ ఇవి ఎందుకిలా చేస్తాయో ఇక్కడి చిత్రాల్లో కనిపిస్తున్న ఎలుకలను బీవర్‌లుగా పిలుస్తారు. అమెరికాతో పాటు, యురేషియా ప్రాంతంలో అంటే ఉత్తరార్ధగోళంలో ఎక్కువగా నివసించే వీటి నైపుణ్యాలు అచ్చెరువొందిస్తాయి. పారే నదులు, నదీ పాయలు, సెలయేళ్లలో ఇవి నివసిస్తాయి. డోమ్‌ల ఆకృతిలో ఉండే వీటి ఇండ్లను నిర్మించుకోవడం కోసం తామే ఆ ధారలో ఓ చోట మడుగులను ఏర్పాటు చేసుకొంటాయి. అందుకోసం నదీ ప్రవాహ వేగాన్ని తగ్గించేందుకు ముందుగా నీటి ప్రవాహం అంచున ఉన్న పెద్దచెట్లను తన బలమైన నారింజ రంగు పండ్లతో కొరికి నేల కూలుస్తాయి. ఇవి తమ పళ్లతో 148 అడుగుల ఎత్తు, 45 అంగుళాల చుట్టుకొలత కలిగిన పెద్ద చెట్లను సైతం పడేసినట్టు రికార్డులున్నాయి. వీటి పళ్లలో ఇనుము ఎక్కువగా ఉండటం వల్ల వీటికా రంగు వస్తుందట. ఆ తర్వాత అన్నీ కలిసి ఆ దుంగలను నీటి ప్రవాహం వైపు నెట్టుకొస్తాయి. దుంగలు నిలబడటానికి తమ రెండు చేతులతో గుండ్రాళ్లు, మట్టిని పోగుచేసి ఒక దగ్గరికి తెస్తాయి. అవన్నీ కుదురుకుని నీటి ప్రవాహం నెమ్మదించాక చెట్ల కొమ్మలు, గులక రాళ్లు, ఇసుక, పుల్లలు, గడ్డి ఇలా అన్నింటినీ వేస్తూ ఒక ఆనకట్టను నిర్మిస్తాయి. దీంతో ఆ భాగం ఇండ్లు కట్టుకోవడానికి అనుకూలంగా మారుతుంది. ఇందులో పుల్లలు, రాళ్లు ఏరుకొచ్చి బోర్లించిన గూడులా తమ ఇండ్లను కట్టుకుంటాయి. తినడానికి, ఉండటానికి, చలికాలం ఆహారం నిల్వ చేసుకునేందుకు వీలుగా విడివిడి భాగాలుగా నిర్మించుకుంటాయి. వీటి ద్వారాలు మాత్రం నీటిలోపలి నుంచి వెళ్లగలిగేలా మాత్రమే ఉంటాయి. అంటే నేల మీది వీటి శత్రువుల నుంచి తప్పించుకోవడానికన్నమాట. ఇక, ఇలా ఆనకట్ట కట్టి నీటి కొలను ఏర్పరచుకోవడం వల్ల నీటి మట్టం నియంత్రణలో ఉంటుంది. దాంతో గడ్డకట్టే చలిలోనూ అడుగున నీరు ఉండి వీటి రాకపోకలకు ఇబ్బంది ఉండదు. ఇవి ఇలా ఆనకట్ట కట్టడం వల్ల ఆ ప్రాంతంలో చేపలు, కప్పలు, పురుగులతో చక్కటి జీవావరణ వ్యవస్థ కూడా ఏర్పడుతుందట. చలికాలం ముందు డ్యామ్ మెయింటెనెన్స్ పనులను చేసుకుంటాయట బీవర్లు. ప్రకృతిలో ఎన్ని వింతలో కదూ!

# 79 వేల దిగువకు పుత్తడి

మరో రూ.1,000 వరకు తగ్గిన తులం ధర



బంగారం ధరలు శాంతించాయి. ఆభరణాల వర్తకులు, అంతర్జాతీయంగా డిమాండ్ పడిపోవడంతో దేశీయంగా ధరలు దిగొచ్చాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.800 దిగొచ్చి రూ.79 వేల దిగువకు రూ.78,300కి పడిపోయింది. అంతకుముందు ఇది రూ.79,100 గా ఉన్నది. అమెరికా ఫెడ్ రిజర్వ్ కఠిన ద్రవ్య వైఖరే ధరలు తగ్గడానికి ప్రధాన కారణమని ట్రేడర్ వెల్లడించారు. కిలో వెండి ఏకంగా రూ. 2,000 తగ్గి రూ.90 వేలుగా నమోదైంది. ఇటు హైదరాబాద్‌లో 24 క్యారెట్ తులం పుత్తడి ధర రూ.710 తగ్గి రూ.77,130కి దిగిరాగా, 22 క్యారెట్ ధర రూ.650 తగ్గి రూ.70,700కి తగ్గింది. ఇదిలా ఉంటే అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 2,634 డాలర్లకు, వెండి 29.90 డాలర్లకు తగ్గాయి.

# జియో సరికొత్త ప్లాన్




దేశీయ టెలికం దిగ్గజం రిలయన్స్ జియో..ప్రభుత్వరంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ నుంచి ఎదురవుతున్న పోటీని తట్టుకోవడానికి సరికొత్త ప్లాన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇప్పటికే టారిఫ్ చార్జీలు పెంచి వినియోగదారులకు షాకిచ్చిన జియో..ఈసారి మాత్రం చౌకైన ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. 98 రోజుల కాలపరిమితితో రూ.999 ప్లాన్‌ను తెచ్చింది. ఈ ప్లాన్‌లో అన్‌లిమిటెడ్ కాల్స్‌తోపాటు రోజుకు 2 జీబీ డాటా చొప్పున 196 జీబీల డాటాను పొందవచ్చును. ఈ డాటా అయిపోయిన తర్వాత ఇంటర్నెట్ స్పీడ్ 64 కేబీపీఎస్‌కి పడిపోనున్నది. ప్రస్తుతం సంస్థకు 49 కోట్ల మంది మొబైల్ కస్టమర్లు ఉన్నారు.

# స్టౌవ్ క్రాఫ్ట్‌తో ఐకియా జట్టు

STOVEKRAFT

వంట సామాగ్రీ, గృహోపకరణాల తయారీలో ప్రముఖ బ్రాండ్ స్టౌవ్ క్రాఫ్ట్ లిమిటెడ్‌తో ప్రపంచ రిటైల్ దిగ్గజం ఐకియా జట్టు కట్టింది. స్టౌవ్ క్రాఫ్ట్‌ను తమ గ్లోబల్ సైప్లె భాగస్వామిగా ఐకియా ఎంచుకున్నది. దీంతో 2026 నుంచి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐకియా స్టోర్లలో స్టౌవ్ క్రాఫ్ట్ ఎక్స్‌క్లూజివ్‌గా ప్రపంచ శ్రేణి ఉత్పత్తులను విక్రయించనున్నది. ఇందుకోసం కర్ణాటకలోని హారోహల్లిలో 1.80 లక్షల చదరపు అడుగుల్లో ఓ స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంట్‌ను కూడా తేబోతున్నది. కాగా, పిజియన్, గిల్మా, బ్లాక్ ప్లస్ డెకార్, పిజియన్ ఎల్ఈడీ బ్రాండ్లు స్టౌవ్ క్రాఫ్ట్‌కు చెందినవే.

**ఇంకా చదవల్సినా వార్తలు ఎయిర్‌టెల్ స్పెక్ట్రం బాకీ చెల్లు**

భారతీ ఎయిర్‌టెల్..స్పెక్ట్రానికి సంబంధించి టెలికం మంత్రిత్వ శాఖకు ఉన్న రూ.3,626 కోట్ల బకాయిలను పూర్తిగా చెల్లించింది. 2016లో స్పెక్ట్రం కేటాయింపునకు సంబంధించి ఈ బకాయితోపాటు 8.65 శాతం వార్షిక వడ్డీతో చెల్లింపులు జరిపినట్లు కంపెనీ వెల్లడించింది.

# మార్కెట్లోకి కియా సైరోస్




కొరియాకు చెందిన ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ కియా..మరో ఎస్‌యూవీ సైరోస్ మాడల్‌ను పరిచయం చేసింది. నాలుగు మీటర్ల లోపు పొడువు కలిగిన ఈ మాడల్ కంపెనీ నుంచి విడుదలైన మూడో ఎస్‌యూవీ మాడల్ ఇదే కావడం విశేషం. 1.0 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్ కలిగిన ఈ మాడల్‌లో ఆరు-స్పీడ్ మాన్యువల్, 7 స్పీడ్ డీసీటీ గేర్‌తో తీర్చిదిద్దింది. అలాగే 1.5 లీటర్ల డీజిల్ ఇంజిన్ కలిగిన మాడల్‌లో ఆరు స్పీడ్ మాన్యువల్ ఉన్నాయి. అడ్వాన్స్ ఫీచర్స్‌తో తయారైన ఈ మాడల్‌లో 12.3 ఇంచుల టచ్‌స్క్రీన్, వైర్‌లెస్ యాపిల్ కార్‌ప్లే, ఆండ్రాయిడ్ ఆటో, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, నాలుగు డిస్క్ బ్రేక్‌లతో ఏబీఎస్, ముందు-వెనుక పార్కింగ్ సెన్సార్ వంటి ఫీచర్స్ ఉన్నాయి. ఈ కారు ధర సంస్థ ప్రకటించకపోయినప్పటికీ ధర మాత్రం రూ.12 లక్షల నుంచి రూ.22 లక్షల లోపు ఉంటుందని అంచనా.

## అమెరాన్ బ్యాటరీస్‌తో హ్యుండాయ్ జట్టు ఎందుకంటే




ప్రముఖ కార్ల తయారీ సంస్థ హ్యుండాయ్ మోటార్ ఇండియా దేశీయంగా కార్ల తయారీలో అమెరాన్ బ్యాటరీ టెక్నాలజీని ఉపయోగించుకోనున్నది. అమెరాన్ మేడిన్ ఇండియా (ఏజీఎం) అబ్జార్బెంట్ గ్లాస్ మ్యాట్) బ్యాటరీని ఎస్ఎల్ఐ (స్టార్టింగ్, లైటింగ్, ఇగ్నిషన్) బ్యాటరీగా వినియోగించనున్నది హ్యుండాయ్. ఇందుకోసం అమెరాన్ నుంచి ఏజీఎం బ్యాటరీలను హ్యుండాయ్ కొనుగోలు చేసేందుకు రెండు సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో దేశీయ టెక్నాలజీతో రూపొందించిన బ్యాటరీలను తయారు చేయాలని అమెరాన్ భావిస్తున్నది. దేశీయ కస్టమర్ల కోసం దేశీయంగా అందుబాటులో ఉన్న సృజనాత్మక టెక్నాలజీని వినియోగించడంలో భాగంగా అమెరాన్ తో హ్యుండాయ్ జత కట్టింది.

# మార్కెట్లో ఫెడ్ ప్రకంపనలు



## సెన్సెక్స్ 965, నిఫ్టీ 247 పాయింట్ల పతనం

దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను పావు శాతం మేర తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయంతోపాటు వచ్చే ఏడాది రేట్లను ఆశించిన స్థాయిలో కోత ఉండకపోవచ్చన్న సంకేతాలు ఇవ్వడం మదుపరుల్లో సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఫలితంగా నష్టాల బటన్ నొక్కిన మదుపరులు చివరి వరకు ఇదే పంతాను కొనసాగించడంతో రోజంతా నష్టాల్లో ట్రేడయ్యాయి. కన్స్యూమర్ డ్యూరబుల్, బ్యాంకింగ్, ఐటీ రంగ షేర్లు భారీ నష్టాల్లో కూరుకుపోవడంతోపాటు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులను తరలించుకుపోవడంతో సెన్సెక్స్ 80 వేల కీలక మైలురాయిని కోల్పోయింది. ఇంట్రాడేలో 1,100 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 964.15 పాయింట్లు లేదా 1.20 శాతం నష్టపోయి 79,218.05 వద్ద నిలిచింది. మరో సూచీ నిఫ్టీ 247.15 పాయింట్లు లేదా 1.02 శాతం నష్టపోయి 24 వేల పాయింట్ల దిగువకు 23,951.70 వద్దకు జారుకున్నది. గత నాలుగు రోజుల్లో సెన్సెక్స్ 2,915.07 పాయింట్లు లేదా 3.54 శాతం, నిఫ్టీ 816.60 పాయింట్లు లేదా 3.29 శాతం నష్టపోయింది.

**10 లక్షల కోట్ల సంపద ఆవిరి...**

స్టాక్ మార్కెట్ల వరుస నష్టాలతో లక్షల కోట్ల మదుపరుల సంపద హారతి కర్పూరంలా కరిగిపోయింది. గత నాలుగు రోజులుగా సూచీలు నష్టాల్లో ట్రేడవడంతో మదుపరులు రూ.10 లక్షల కోట్ల వరకు సంపదను కోల్పోయారు. దీంతో బీఎస్ఈలో లిట్కస్టైన సంస్థల మార్కెట్ విలువ రూ.9,65,935.96 కోట్లు కరిగిపోయి రూ.4,49,76,402.63 కోట్లు (5.29 ట్రిలియన్ డాలర్లు)కు పడిపోయింది. ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్‌సర్వ్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టీసీఎస్, టాటా మోటర్స్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు భారీగా నష్టపోయాయి. మరోవైపు, సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్, హెచ్‌యూఎల్ షేర్లు లాభాల్లో ముగిశాయి. రంగాలవారీగా చూస్తే ఐటీ రంగ సూచీ అత్యధికంగా 1.20 శాతం నష్టపోగా, కన్స్యూమర్ డ్యూరబుల్ 1.15 శాతం, ఐటీ 1.13 శాతం, క్యాపిటల్ గూడ్స్ 1.07 శాతం, టెక్, ఆర్థిక సేవలు నష్టపోగా.. హెల్త్‌కేర్ సూచీ లాభాల్లో ముగిసింది. మొత్తం షేర్లలో 2,315 షేర్లు నష్టపోగా, 1,680 షేర్లు లాభాల్లో ముగిశాయి.

# డాలర్=రూ.85.13

**ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపాయి మారకం విలువ**
**ఒక్కరోజే 19 పైసలు దిగజారిన దేశీయ కరెన్సీ**
**గడిచిన 3 రోజుల్లో 33 పైసలు పతనం**
**మారిన ఫెడ్ రిజర్వ్ ద్రవ్య వైఖరితో డాలర్ ర్యాలీ**
**భారతీయ దిగుమతులపై పెరగనున్న భారం**
**ఆర్థిక వ్యవస్థకూ తప్పని ఇబ్బందులు**
**83 నుంచి 84కు రూపీ విలువ దిగజారేందుకు పట్టిన సమయం 14 నెలలు**
**కేవలం రెండు నెలల్లోనే 84 నుంచి 85కు క్షీణత**
**10 నెలల్లో 82 నుంచి 83కు పడిపోయిన రూపాయి మారకం విలువ**
**రూపాయి మారకం విలువ 85 మార్కును దాటేసింది.**



ఒక్క డాలర్‌కు బదులుగా 85.13 రూపాయలు ఇచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా కరెన్సీ ముందు ఏమాత్రం నిలదొక్కుకోలేక నీరసించిపోతున్న భారతీయ కరెన్సీ కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థకే ప్రమాదం ముంచుకొస్తున్నదిప్పుడు. డాలర్ ధాటికి రూపాయి కుప్పకూలింది. గురువారం కీలకమైన 85 మార్కు దిగువకు పడిపోయింది. చారిత్రక కనిష్ఠ స్థాయిని తాకుతూ తొలిసారి 85.13 వద్దకు మారకపు విలువ చేరింది. ఈ ఒక్కరోజే డాలర్‌తో పోల్చితే రూపాయి విలువ ఏకంగా 19 పైసలు క్షీణించడం గమనార్హం. దీంతో ఈ వారం మొత్తంగా మూడు రోజుల్లో 33 పైసలు నష్టపోయినెట్టైంది. సోమవారం 11 పైసలు కోల్పోయిన విషయం తెలిసిందే. కాగా, ఉదయమే ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ వద్ద రూపాయి 85.14 వద్ద మొదలైంది. చివరకు కాస్త కోలుకుని 85.13 వద్ద ముగిసింది.

**డాలర్ ర్యాలీ...**

అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ బుధవారం నిర్వహించిన ద్రవ్యసమీక్షలో పావు శాతం వడ్డీరేట్లను తగ్గించింది. అయితే ఈ సందర్భంగా వచ్చే ఏడాది రెండుసార్లు మాత్రమే వడ్డీరేట్ల తగ్గింపులుండొచ్చని ప్రకటించింది. గతంలో నాలుగుసార్లు తగ్గిస్తామని చెప్పగా.. దాన్నిప్పుడు సగానికి కుదించేసింది. దీంతో ఫెడ్ రిజర్వ్ కఠిన ద్రవ్య వైఖరికి వెళ్తుందన్న సంకేతాలు మార్కెట్‌కు స్పష్టంగా వెళ్లాయి. ఫలితంగా డాలర్‌కు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. ఇది భారతీయ రూపీపై సహజంగానే ప్రభావం చూపిందని ఫారెక్స్ ట్రేడర్లు విశ్లేషిస్తున్నారు.

**జీడీపీకి దెబ్బ...**

డాలర్ ముందు అంతకంతకూ బలహీనపడుతున్న రూపాయి.. భారత ఆర్థిక వ్యవస్థను గట్టిగానే దెబ్బతీస్తున్నది. ఇప్పటికే మునుపెన్నడూ లేనివిధంగా గత రెండు నెలలుగా క్షీణిస్తూపోతున్న రూపీ.. తాజాగా 85 మార్కును దాటేసింది. ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే మరింతగా నష్టపోవచ్చన్న అంచనాలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే భారత్‌కు విదేశాల నుంచి వచ్చే దిగుమతులు ఇంకా ఖరీదెక్కడం ఖాయమే. దీనివల్ల ద్రవ్యోల్బణం మరింత విజృంభించగలదు. ఫలితంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వడ్డీరేట్లను ఇప్పటికే ఉన్న గరిష్ఠ స్థాయిల్లోనో లేక ఇంకా ఎక్కువకో చేర్చడానికి వీలున్నది. దాదాపు రెండేండ్లుగా రెపోరేటును 6.5 శాతం వద్దే ఆర్బీఐ ఉంచుతున్న సంగతి విదితమే. దీంతో ఇదే స్థాయిలోనో లేక పెరిగితే గనుక కీలక రంగాల్లో వృద్ధిరేటు దారుణంగా పడిపోవచ్చన్న ఆందోళనలు వ్యాపార, పారిశ్రామిక రంగాల నుంచి వ్యక్తమవుతున్నాయి. సామాన్యులు, ఇతర రుణగ్రహీతలపై ఈఎంఐల భారం కూడా తీవ్రమయ్యే ప్రమాదం ఉందని బ్యాంకింగ్ వర్గాలూ హెచ్చరిస్తున్నాయి.


**ఆర్బీఐ చర్యలతో..**

డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ జీవనకాల కనిష్ఠాలకు పతనమైన క్రమంలో ఆర్బీఐ జోక్యం చేసుకుంటే పరిస్థితులు కుదుటపడవచ్చన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. డాలర్లు మార్కెట్‌లోకి పెద్ద మొత్తంలో విడుదలైతే రూపాయి తిరిగి కోలుకుంటుందని అంటున్నారు. అయితే దేశంలో గతకొద్దిరోజులుగా డాలర్ నిల్వలు పడిపోతుండటం కూడా తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో దేశీయంగా డాలర్ నిల్వలు 704.885 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. కానీ 2 నెలల్లోనే సుమారు 30 బిలియన్ డాలర్లు కరిగిపోయాయి మరి.

**రూపీ క్షీణతకు కారణాలు...**

**వచ్చే ఏడాది వడ్డీరేట్ల కోతల్ని ఫెడ్ రిజర్వ్ కుదించడం**
**కరెన్సీ మార్కెట్‌లో డాలర్లకు పెరిగిన డిమాండ్**
**డాలర్ల కొనుగోలుకు ఎగబడిన భారతీయ దిగుమతిదారులు**
**దేశీయ స్టాక్ మార్కెట్లలో నష్టాలు**
**పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్న విదేశీ మదుపరులు**

# ఆర్బీఐ సంచలన నిర్ణయం 5 రూపాయల నాణేల నిలిపివేత ఎందుకో తెలుసా




భారతదేశంలో దుకాణాలు, బస్సులలో రూ.10 నాణేలను కొనుగోలు చేయడం లేదని ప్రజలు ఇప్పటికే ఫిర్యాదు చేస్తున్నారు. ఈ పరిస్థితిలో, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 5 రూపాయల నాణెం చలామణి గురించి సంచలన నిర్ణయం తీసుకుంది. ఐదు రూపాయల నాణెలను నిలిపివేస్తున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. అందుకు కారణాలను వివరించింది.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారతదేశ ఆర్థిక వ్యవహారాలతో వ్యవహరిస్తుంది. ఆ విధంగా ఆర్‌బీఐ ఎప్పటికప్పుడు కొన్ని ముఖ్యమైన ఆర్థిక, బ్యాంకింగ్ సంబంధిత ప్రకటనలను విడుదల చేస్తుంది. దీనికి సంబంధించి ఇప్పుడు ఆర్‌బీఐ నుంచి ఒక ముఖ్యమైన ప్రకటన వెలువడింది. ఈ ప్రకటనతో ప్రజలు షాక్ అయ్యారు. అంటే ఐదు రూపాయల నాణేల చలామణిని నిలిపివేయాలని ఆర్‌బీఐ యోచిస్తున్నట్లు సమాచారం. దీంతో ఐదు రూపాయల నోట్లు చెల్లుబాటు కావు. ఐదు రూపాయల నాణేలను ఏం చేయాలో తెలియక ప్రజలు అయోమయానికి గురవుతున్నారు.

**భారతదేశంలో చెలామణిలో ఉన్న నాణేలు...**

ప్రపంచంలోని ప్రతి దేశం దాని స్వంత కరెన్సీ ని ముద్రించుకుంటోంది. ఇందులో వివిధ విలువలతో కూడిన వివిధ రకాల నోట్లు, నాణేలు ఉంటాయి. ఆ విధంగా భారతదేశం కూడా దాని స్వంత ప్రత్యేక నాణేలు, బ్యాంకు నోట్లను కలిగి ఉంది. ఆ నాణేలు, నోట్లకు ఒక్కో విలువ ఉంటుంది. ఇది ఒక రూపాయి, రెండు రూపాయలు, ఐదు రూపాయలు, 10 రూపాయలు, ఇరవై రూపాయల నాణేలు, అలాగే రూ.10, రూ. 20, రూ.50, రూ.100, రూ.200, రూ.500 వంటి నోట్లు ఉన్నాయి.

# మైండ్ బ్లోయింగ్ న్యూస్ భారీగా తగ్గిన బంగారం ధర తెలుగు రాష్ట్రాల్లో ఎలా ఉన్నాయంటే

బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుందనే సంగతి తెలిసిందే. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. బంగారం, వెండి ధరల్లో నిత్యం మార్పులు జరుగుతూనే ఉంటాయి. ఈ క్రమంలో ఓసారి ధరలు పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతుంటాయి. గత కొన్ని రోజులుగా క్రితం భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు.. మళ్లీ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా అంటే శుక్రవారం గోల్డ్, సిల్వర్ ధర భారీగా తగ్గింది. శుక్రవారం (20 డిసెంబర్ 2024) ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.650 తగ్గి రూ.70,690లకు చేరుకుంది. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 710లు తగ్గి రూ.77,120లకు చేరుకుంది. వెండి కిలో ధర నిన్నటితో పోల్చితే రూ. 1000లు తగ్గి రూ.98,900లుగా ఉంది. దేశంలోని ప్రధాన నగరాల్లో గోల్డ్, సిల్వర్ రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.



**బంగారం ధరలు..**

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.70,690లు కాగా, 24 క్యారెట్ల ధర రూ.77,120లుగా ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.70,690, 24 క్యారెట్ల ధర రూ.77,120లుగా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.70,840లు కాగా, 24 క్యారెట్ల ధర రూ.77,270లుగా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.70,690లు కాగా, 24 క్యారెట్ల ధర రూ.77,120లుగా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల రేట్ రూ.70,690లుకాగా, 24 క్యారెట్లు రూ.77,120 లుగా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.70,690లు కాగా, 24 క్యారెట్ల ధర రూ.77,120లుగా ఉంది.

**వెండి ధరలు..**

హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.98,900లుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో రూ.99,900లుగా ఉంది. ఢిల్లీలో వెండి కిలో ధర రూ.92,400లు కాగా, ముంబైలో రూ.91,400, బెంగళూరులో రూ.91,400, చెన్నైలో రూ.98,900 లుగా ఉంది. కాగా, ఈ ధరలు పలు వెబ్‌సైట్లలో ఉదయం 6 గంటలకు నమోదైనవిగా గమనించగలరు. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలియాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332